## విద్యుత్ అధికారులతో సమీక్ష సమావేశం

### సీఎండీ కె. సంతోష్‌రావు

పీలేరు, జూన్ 13 ప్రభాతవార్త:

స్థానిక తిరుపతి రోడ్డులోని ఎంఎన్ఆర్ గార్డెన్సు నందు విద్యుత్ అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు 9 గంటలు నాణ్యమైన విద్యుత్ పగటిపూల ఇవ్వాలన్నారు. అగ్రికల్చర్ సర్వీసుకు దరఖాస్తు చేసుకున్న 20 రోజులు లోపు మంజూరు చేయాలి, కాలిపోయిన ట్రాన్సు ఫార్మర్లు వెంటనే మార్పు చేయాలి, ట్రాన్సు ఫార్మరు ఫెయిలూర్ లేకుండా చూడాలి, విద్యుత్ కోతలు లేకుండా చూడాలి, కొత్త ట్రాన్సు ఫార్మర్ ఏర్పాటులో లో ఓల్టేజీ లేకుండా చూడాలి, సబ్‌స్టేషన్ మరమ్మతులు విషయంలో 11 కేవి.లైను ట్రీ కటింగ్ జరిగినప్పుడు అప్పుడప్పుడు సప్లయి అంతరాయం జరగకుండా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో గురవయ్య, శ్రీనివాసులు, కష్టారెడ్డి, మునిచంద్ర, మరియు సిబ్బంది పాల్గొన్నారు.


విద్యుత్ అధికారులతో మాట్లాడుతున్న సీఎండీ కే.సంతోష్‌రావు


# వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 14 జూన్ 2023


## టమోటాకు బంగారు ధర - కిలో రూ.44లు

మదనపల్లె, జూన్ 13 ప్రభాతవార్త :



టమోటాకు ఉన్నఫలంగా ధరలు పెరిగాయి. మంగళవారం మార్కెట్‌యార్డులో కిలో టమోటా రూ.44లు ధర పలికింది. ఒక్కసారిగా ధరలు పెరగడంతో టమోటా రైతులు ఆనందోత్సవాలు వ్యక్తం చేస్తున్నారు. గతవారం రోజులుగా ధరలు మోస్తారుగా పెరుగుతున్న విషయం తెలిసిందే. అయితే ఒక్కసారిగా ధరలు పెరగడం వల్ల టమోటా రైతుల్లో ఎనలేని ఆనందం కలుగుతోంది. దిగుబడి తగ్గడం వల్లే ధరలు పెరిగాయని వ్యాపారస్తులు చెబుతున్నారు. ఇన్నాళ్ళు 1300నుంచి 1600మెట్రిక్ టన్నుల వరకు మార్కెట్‌కు టమోటాలు వచ్చాయి. సోమవారం మాత్రం 909మెట్రిక్ టన్నులు మాత్రం టమోటాలు రావడం జరిగింది. బయట ప్రాంతాల్లో టమోటాకు డిమాండ్ పెరగడం వల్లే ధరలు పెరిగాయని వ్యాపారస్తులు చెబుతున్నారు. టమోటా వ్యాపార లావాదేవీలకు మదనపల్లె మార్కెట్‌యార్డు రాష్ట్రంలోనే పేరుపొందింది. ఇక్కడ నుంచి మహారాష్ట్ర, తమిళనాడు, కేరళ, ఒడిస్సా, తెలంగాణ, రాష్ట్రాలతో పాటు వివిధ పట్టణ ప్రాంతాలకు ఎగుమతి అవుతాయి. టమోటా ధరలు ఇంకా పెరిగే అవకాశం ఉందని వ్యాపారస్తులు చెబుతున్నారు.

# జగనన్న విద్యా కానుక కిట్లను ఎక్కడా కొరత లేకుండా అందజేయాలి

## విద్యాశాఖ అధికారుల సమీక్షలో కలెక్టర్ విజయ్ రామరాజు






కడప, జూన్ 13 ప్రభాతవార్త :

అన్ని పాఠశాలల్లో "జగనన్న విద్యా కానుక" కిట్లను పెండింగ్ లేకుండా పంపిణీ చేయాలని.. మనబడి "నాడు-నేడు" పనులను సంపూర్తి గావించాలని.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సంబందిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ స్పందన హాలులో జగనన్న విద్య కానుక పంపిణీ, మనబడి "నాడు నేడు" ఫేస్-2 పనుల పురోగతిపై.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు.. విద్యాశాఖ, ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభం అయిన నేపథ్యంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పెండింగ్ లేకుండా "జగనన్న విద్యా కానుక" కిట్లను పంపిణీ చేయాలన్నారు. జిల్లాలోని అన్ని మండల స్టాక్ పాయింట్లలో డెలివరీ స్టాక్ రిపోర్టును ఎం.ఈ.ఓ. లు వెంటనే ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాలన్నారు. అన్ని కంపోనెంట్ల వారీగా క్వాలిటీ వెరిఫికేషన్ చేయడంతో పాటు, వచ్చిన స్టాక్ మిస్ మ్యాచ్ ఏమైనా ఉంటే అవి కూడా వివరాలను నమోదు చేయాలన్నారు. అలాగే పంపిణీ చేసిన కిట్ వివరాలను విద్యార్థులతో బయోమెట్రిక్ అతెంటికేషన్ చేయించాలన్నారు. రెండవ దశ నాడు-నేడు పనులకు సంబంధించి అన్ని పాఠశాలల్లో పూర్తి చేయడం జరిగిందని.. ఇంకనూ ఏమైనా టాయిలెట్లు, టైల్స్ మొదలైనవి కొరత ఉంటే వెంటనే పూర్తి చేయాలన్నారు. నాడు-నేడు పనులను.. సంబందిత ఇంజనీరింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ.. నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల నిర్వహణలో నాణ్యతా లోపాలు వుంటే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవన్నారు. డిజిటల్ విద్యా విధానానికి నాంది పలికిన ప్రభుత్వం జిల్లాలో 1109 తరగతి గదులకు ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ మంజూరు చేయడం జరిగిందని, వాటి నిర్వహణపై ఉపాధ్యాయులకు శిక్షణ కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమానికి సంబంధించి ఈ నెల 15న నియోజకవర్గ స్థాయిలో, 17న జిల్లా స్థాయిలో, 20న రాష్ట్ర స్థాయిలో ఎంపిక చేసిన విద్యార్థులకు అవార్డులను అందించే ఏర్పాట్లను పోలీర్తి చేసి కార్యకమాన్ని విజయవంతం చేయాలన్నారు. 2023-24 అకడమిక్ క్యాలెండర్ ను ఎం.ఈ.ఓ.లు ఖచ్చితంగా అనుసరించాలని సూచించారు. ఈ విద్యాసంవత్సరం పరీక్షా ఫలితాల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థుల ఆరోగ్య భద్రతపై ప్రత్యేక దృష్టి సారించిన రాష్ట్ర ప్రభుత్వం.. పాఠశాలల్లో ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించి.. విద్యార్థుల్లో చదువుపై మక్కువ పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాథమిక పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. జిల్లాలో ఎక్కడా కూడా పిల్లల్లో పౌష్టికాహార లోపాలు కనిపించకుండా విద్యాశాఖ అధికారులు.. వైద్యాధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబందిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో.. జిల్లా విద్యా శాఖ అధికారి రాఘవ రెడ్డి, సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి, డి.వి.ఈఓ. శ్రీనివాసులు రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు, పంచాయతీరాజ్ ఎస్.ఈ. శ్రీనివాసుల రెడ్డి, ఏపీ ఈడబ్ల్యుఐడీసీ ఈఈ కరుణాకర్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్, ఈ వీరన్న , మండల ఇంజనీర్లు, మండల విద్యాశాఖ అధికారులు, సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నందలూరులో 50 లక్షలు విలువ చేసే ప్రభుత్వస్థలం కబ్జాకు రంగం సిద్ధం

### బేరాలు పెట్టిన నేతలు

రాజంపేట అర్బన్ జూన్ 13, ప్రభాతవార్త

ప్రభుత్వ స్థలం కనిపిస్తే చాలు కబ్జా చేసేందుకు నందలూరులో కొందరు నేతలు వేట సాగిస్తున్నారు. ఎక్కడెక్కడ విలువైన ప్రభుత్వ స్థలాలు ఉన్నాయో జల్లెడ పడుతున్నారు. పట్టా భూముల పక్కన ప్రభుత్వ భూములు ఉన్నట్లయితే మరింతగా రెచ్చిపోతున్నారు. వారి సొంత ఆస్తి అన్నట్లుగా రేటు చెప్పి బేరాలు ఆడుతున్నారు. కడప - చెన్నై జాతీయ రహదారికి 100 మీటర్ల దూరంలో 50 లక్షలు విలువ చేసే ప్రభుత్వ స్థలం కబ్జా చేసేందుకు రంగం సిద్ధం చేసినట్లు సమాచారం. నందలూరు మండలం నాగిరెడ్డిపల్లె పంచాయతిలో కన్యకచెరువు పక్కనే సర్వేనంబరు 586/3లో 6 సెంట్ల ప్రభుత్వ భూమి ఉంది. కాలువ కూడా పక్కనే ఉన్నట్లు మీ భూమి ప్రజా పోర్టల్‌లో స్పష్టంగా పొందుపరిచారు. పక్కనే పట్టా భూములు, చెరువు కట్ట కూడా ఉంది. 3 రోజుల క్రితం నందలూరులోని ఓ ప్రభుత్వ కార్యాలయంలో ముగ్గురు నేతలు ఈ స్థలం కబ్జా చేసి ఒకటిన్నర సెంటు చొప్పున విక్రయించేందుకు రంగం సిద్ధం చేశారు. మండలానికి కొత్తగా వచ్చిన ఓ రెవెన్యూ అధికారితో ఈ మేరకు చర్చలు జరిగినట్లు సమాచారం. ప్రభుత్వం ఎటూ ఒకటిన్నర సెంటు భూమి ఒక్కొక్కరికి కేటాయిస్తున్న నేపథ్యంలో అదేవిధంగా వీరు కూడా అక్రమంగా అమ్మేందుకు పన్నాగం పన్నారు. ఓ మైనార్టీ నేత ఆ స్థలాన్ని కూడా శనివారం పరిశీలించినట్లు తెలిసింది. పక్కనే ఉన్న పట్టా భూముల యజమానులతో కూడా ఈ స్థలం తమదేనని ముఖ్యనేత ఈ స్థలాన్ని ఎవరైనా పార్టీ ఉంటే చూడమన్నారని చెప్పినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ విషయం అధికారపార్టీ నేతల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. భూకబ్జాలపై వేడెక్కిన రాజకీయం నేపథ్యంలో మరలా అధికారపార్టీకి చెందిన నేతలు ఈ స్థలం కబ్జా చేసేందుకు ప్రయత్నించడం గమనార్హం. జాతీయ రహదారికి సమీపంలో సెంటు 10 నుంచి 15 లక్షలు పలుకుతోంది. ఈ భూమిని అమ్మి సొమ్ము చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.


నందలూరులో జాతీయ రహదారికి సమీపంలో ఉన్న విలువైన ప్రభుత్వ స్థలం ఇదే

## నగరంలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

### ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి

కడప, జూన్ 13 ప్రభాతవార్త :

తమపై నమ్మకంతో ప్రజాసేవ చేసే అవకాశాన్ని అందించిన నగర ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని, ప్రభుత్వం నుండి నగర ప్రజలకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామని ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని పలు డివిజన్లలో... కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీ రామచంద్రా రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి, నగర మేయర్ కె.సురేష్ బాబు, కమీషనర్ జి.ఎస్.ఎస్.ప్రవీణ్ చంద్, రాష్ట్ర సాంఘిక సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ పులి సునీల్‌లతో కలిసి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా పలు అభివృద్ధి పనులకు భూమి పూజ, అభివృద్ధి చేసిన వాటికి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా నగరంలోని అంబేద్కర్ సర్కిల్ నుండి వై. జంక్షన్ వరకు రూ.65 కోట్లతో చేపట్టిన రోడ్డు వైడనింగ్ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే అక్కాయపల్లె పరిధిలో ఇటీవలే రూ.50 లక్షలతో ఆధునీకరించిన హిందూ స్మశాన వాటికను ఉపముఖ్యమంత్రి, ఎంపీలు ప్రారంభించారు. ముందుగా అక్కడ ఏర్పాటు చేసిన శివుడి విగ్రహానికి పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపముఖ్య మంత్రి అంజాద్ బాషా మాట్లాడుతూ.. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పాలన అనంతరం.. కడప జిల్లా అభివృద్ధి అర్ధాంతరంగా ఆగిపోయిందన్నారు. మళ్లీ పదేళ్ల తర్వాత 2019లో ఆయన తనయుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండే జిల్లా మరింత అభివృద్ధి పథంలో నడుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, స్థానిక కార్పొరేటర్ పాకా సురేష్, షఫీ, ఉమేర్, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు వైఎస్సార్ సీపీ నాయకులు, మైనార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మారుమూల గ్రామాల్లో పర్యటించిన జడ్పీ ఛైర్మన్ ఆకేపాటి

### సమస్యల పరిష్కారానికి హామీ

రాజంపేట అర్బన్, జూన్ 13 ప్రభాతవార్త


ఏకిరిపల్లెలో పర్యటిస్తున్న జడ్‌పి ఛైర్మన్

అన్నమయ్య ప్రాజెక్టు వరద బాధిత కుగ్రామమైన ఏకిరిపల్లెలో జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి మంగళవారం పర్యటించారు. గ్రామంలో పాత వాటర్ ట్యాంకు పాడైపోయిందని, పైపులైన్లు కావాలని ప్రజలు కోరారు. వెంటనే రెండు పనులు చేపట్టేందుకు ఆకేపాటి హామీ ఇచ్చారు. అనంతరం ఏకిరిపల్లె ఎంపిపి స్కూల్లో జగనన్న విద్యా కానుకలను విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం బగ్గిడిపల్లె, చింతలకోన, పులపత్తూరు గ్రామాల్లో పర్యటించారు. పులపత్తూరు కొత్త అరుంధతివాడలో వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేయాలని స్థానికులు ఆకేపాటిని కోరారు. 10 రోజుల్లో వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు ఆయన హామీ ఇచ్చారు. ఆకేపాటి వెంట స్థానిక వైకాపా నాయకులు, రెవెన్యూ, హౌసింగ్ అధికారులు, పంచాయతిరాజ్‌శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కడప-రేణిగుంట జాతీయ రహదారి నిర్వాసితులకు పరిహారం చెల్లించాలి

### కలెక్టర్ గిరీషా పి.ఎస్.

రాయచోటి, జూన్ 13 ప్రభాతవార్త :



కడప-రేణిగుంట జాతీయ రహదారి-716 కు సంబంధించి నిర్వాసితులకు భూపరిహారం చెల్లింపులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ గిరీష పి.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రాయచోటి కలెక్టరేట్లో కడప -రేణిగుంట జాతీయ రహదారి 716 నిర్వాసితులకు భూ పరిహారం పంపిణీ అంశంపై జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ తో కలిసి తాసిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్ హెచ్ 716కు సంబంధించి మొత్తం 692.5 ఎకరాలు సేకరించాల్సి ఉండగా మొత్తం భూసేకరణ చేయడం జరిగిందన్నారు. ఇందులో ఇప్పటివరకు 1470 మంది నిర్వాసితులకు రూ.63. 42 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు. ఇంకనూ 585 మందికి దాదాపు రూ.31 కోట్లు చెల్లింపులు చేయాల్సి ఉందని పేర్కొన్నారు. ఇందులో జిల్లాకు సంబంధించి రాజంపేట, నందలూరు, పుల్లంపేట, రైల్వే కోడూరు, ఓబులవారిపల్లిలో మండలాల వారీగా ఎన్ని ఫైల్స్ పెండింగ్లో ఉన్నాయి, ఎంత చెల్లింపులు చేయాల్సి ఉందన్న అంశంలో ఆయా తాసిల్దారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. వచ్చే రెండు వారాల్లోగా 80 శాతం మేర చెల్లింపులు పూర్తి చేయాలని తాసిల్దార్లను ఆదేశించారు. భూములకు సంబంధించి కోర్టులో కేసులు ఉంటే ఆ సర్వే నెంబర్లకు సంబంధించిన డబ్బు కోర్టులో డిపాజిట్ చేయాలని సూచించారు. అలాగే సేకరించిన భూమిలో ఏమైనా స్ట్రక్చర్స్ ఉంటే వాటిని గుర్తించి త్వరితగతిన ఫైనలైజ్ చేయాలని ఎన్హెచ్ అధికారులను ఆదేశించారు. రైల్వే మరియు అటవీ పోరంబోకు భూముల విషయంలో మార్గదర్శకాలను పక్కగా పాటించాలన్నారు. ప్రభుత్వ శాఖలకు సంబంధించిన స్ట్రక్చర్స్ ఉంటే ఆ వివరాలను కలెక్టరేట్ కు పంపాలని తాసిల్దా రులకు సూచించారు. ఏ అవార్డుకు ఎంత నగదు చెల్లింపు చేశారన్న వివరాలను పక్కగా నమోదు చేయాలన్నారు. జెడ్ హెచ్‌డిసి భూములకు సంబంధించి మార్గదర్శకాలను పక్కా గా పాటించాలి. సబ్ డివిజన్ చేసి ప్రొసీడింగ్స్ ఇవ్వాలి. మండ లాలు గ్రామాల్లో సర్వే నెంబర్లను రాసి వాటిలో ఎంజా య్మెంట్ ఎవరు ఉన్నారో తెలుపుతూ వెంటనే కలెక్టరేట్ కు నివేదిక పంపాలని చెప్పారు. వాగులు, వంకలకు సంబంధించి సంబంధిత శాఖ నుంచి ఎన్వోసీ తీసుకోవాలన్నారు. ఇప్పటివరకు అవార్డ్ పాస్ చేసి ప్రొసీడింగ్స్ ఇచ్చిన మేరకు భూము లను వెంటనే ఎన్హెచ్ అధికారులకు స్వాధీనం చేయాలని తాసిల్దారులకు చెప్పారు. ఈ సందర్భంగా మండలాలలో కొన్ని సర్వే నెంబర్లకు సంబంధించి యజమానులను గుర్తించలేకపోతున్నామని, వారి వాంసులు గాని సంబంధిత వ్యక్తులు గాని ఎవరూ అందుబాటులో లేరని తాసిల్దారులు కలెక్టర్ దృష్టికి తీసు కువచ్చారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ.. రెవిన్యూ రికార్డులలో నో టైటిల్ భూములకు సంబంధించి... వ్యక్తులు లేకపోయినా, సంబంధిత వ్యక్తులను గుర్తించలేకపోయినా సదరు సర్వే నెంబర్లను ఒక పబ్లిక్ నోటీసు ద్వారా ప్రకటనను జారీ చేసి అందుకు సంబంధించిన పరిహారం సొమ్మును కోర్టులో డిపాజిట్ చేయాలని సూచించారు. పరిహారం సొమ్మును త్వరితగతిన చెల్లింపు చేసి ఎన్ హెచ్ 716 జాతీయ రహదారి నిర్మాణానికి మార్గం సుగమం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ సత్యనారాయణ, ఎన్ హెచ్ డిప్యూటీ మేనేజర్ వెంకటరమణ, రాజంపేట డివి జన్ తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడమే జగనన్న లక్ష్యం

### ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

వాల్మీకిపురం, జూన్ 13 ప్రభాతవార్త:

రాష్ట్రంలో నిరుపేద విద్యార్తులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యం అని స్థానిక ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణంలో జగనన్న విద్యా కానుక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని 64 ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి 3981 మంది విద్యార్తులకు ప్రభుత్వం విద్యా కానుకను అందిస్తుందన్నారు. ప్రతి విద్యార్థి ప్రభుత్వ సహకారంతో ఉన్నత చదువులు చదువుకుని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. నాడు-నేడు కార్యక్రమంలో విద్యాలయాల తీరు కార్పోరేటుకు దీటుగా తయారైయ్యాయన్నారు. దీంతో నిరుపేదలందరికి ఉన్నత చదువులు చదువుకునే అవకాశం వచ్చిందన్నారు. నిరుపేదలకు మెరుగైన విద్యను అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్తు కార్యాచరణకు అడుగులు వేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ కార్పోరేషన్ ఛైర్మన్ ఇక్బాల్ అహ్మద్, రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్ కలీం, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రవి నాయక్, సర్పంచి గంగులమ్మ, ఉప సర్పంచి కేశవరెడ్డి, సీనియర్ వైకాపా నాయకులు చింతల ఆనంద్‌రెడ్డి, నీళ్ల భాస్కర్, రాయుడు, షాహిద్, సాదిక్, ఖాదరి రవీంద్రారెడ్డి, ఎంఈఓ వెంకటరత్నం, హెచ్ఎం శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.


విద్యా కానుకను అందిస్తున్న ఎమ్మెల్యే









## చుక్కల భూముల చిక్కులకు.. శాశ్వత పరిష్కారం

### ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాష

కడప, జూన్ 13 ప్రభాతవార్త :



దశాబ్దాల నాటి చుక్కల భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతూ.. రాష్ట్ర ప్రభుత్వం హక్కుదారులకు స్వేచ్ఛయుత సంపూర్ణ భూహక్కును కల్పించడం అభినందనీయం అని ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా పేర్కొన్నారు. మంగళవారం కడప ఆర్డీఓ కార్యాలయంలో చుక్కల భూములకు సంబంధించిన పరిష్కార కార్యక్రమంలో కడప నియోజకవర్గ పరిధిలోని చిన్నచౌకు, పాలంపల్లె, గూడూరు, చెమ్ముమియాపేట ప్రాంతాలకు చెందిన 45 మంది రైతులకు చెందిన 28.12 ఎకరాలపై వారికి సర్వే హక్కులు కల్పిస్తూ.. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చుక్కల భూములకు సంబంధించి నిబంధనలను సవరిస్తూ తీసుకువచ్చిన జీవో. ఎం.ఎస్. 152 ప్రకారం వైఎస్ఆర్ జిల్లాలో 17,553 సర్వే నెంబర్లలో చుక్కల భూములుగా గుర్తింపబడిన 31,399 ఎకరాల విస్తీర్ణంలో 15,355 మంది రైతులకు 926.43 ఎకరాల భూమిపై సర్వహక్కులు అందాయన్నారు.

**కడప రెవెన్యూ డివిజన్ పరిధిలో 2,878 మంది రైతులకు లబ్ధి : ఆర్డీవో**

కడప రెవెన్యూ డివిజన్ పరిధిలో మొత్తం 2,283 సర్వే నెంబర్లలో గుర్తించిన 5,489 ఎకరాల చుక్కల భూములకు సంబందించిన 2,878 మంది రైతులకు 166.20 ఎకరాలపై సర్వా హక్కులు కల్పించడం జరిగిందని.. ఆర్డీవో ధర్మచంద్రారెడ్డి తెలిపారు. రైతులకు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించాలనే చిత్తశుద్ధి వున్నా.. నిబంధనలు. అడ్డు, సిబ్బంది కొరత వంటి కారణాలతో.. గత ఒకటిన్నర సంవత్సర కాలంలో.. కేవలం 1500 మంది రైతుల భూములను మాత్రమే చుక్కల భూముల జాబితా నుండి తొలగించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జీవో వలన.. ఒక్కరోజులోనే వేలాది ఎకరాలకు పరిష్కారం చూపగలిగామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల చుక్కల భూములను సర్వ హక్కులతో క్రయ విక్రయాలకు, రుణాలు పొందడానికి, తనఖా పెట్టుకోవడానికి, బహుమతిగా ఇవ్వడానికి, వాంసత్వపు ఆస్తిగా అందించడానికి వెసులుబాటు కల్పించిందన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో హక్కుదారులకు ఇక మీదట స్వేచ్ఛయుత సర్వ హక్కులు లభించేలా.. 22ఏ నిషేధిత భూముల జాబితా నుండి వారి భూములకు విముక్తి లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉద్యాన సలహాదారులు పి.శివప్రసాద్ రెడ్డి, కడప ఆర్డీవో ధర్మచంద్రారెడ్డి, తహసీల్దార్ శివరామిరెడ్డిలు హాజరయ్యారు.

# కుక్కల దాడిలో 32 గొర్రెలు మృతి

### - ప్రాణాపాయంలో 10 గొర్రెలు - కుప్పకూలిన రైతు కుటుంబం

బి.కొత్తకోట, జూన్ 13, ప్రభాతవార్త:



గొర్రెల దొడ్డిలోని గొర్రెలపై కుక్కలు దాడి చేసి చంపేయడంతో గొర్రెల పెంపకంతో జీవనం సాగించే ఓ రైతు కుటుంబం జీవనోపాధి కోల్పోయి కుప్పకూలిన విషాధకర సంఘటన బి.కొత్తకోట మండలంలో వెలుగు చూసింది. బి.కొత్తకోట మండలం బడికాయలపల్లికి చెందిన మధ్య తరగతి రైతు పసుపులేటి వెంకటరమణ కుటుంబం గొర్రెల పెంపకంతోనే జీవనోపాధి సాగించేవవారు. గొర్రెల పెంపకంతో వచ్చే ఆదాయంతో ఆయన తన కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాడు. ప్రతి రోజులాగే సోమవారం ఉదయం గొర్రెలను మేపడానికి వెళ్లి సాయంత్రం గొర్రెల కోసం ఏర్పాటు చేసుకున్న రేకుల షెడ్డులో గొర్రెలను తోలి సుమారు వంద అడుగుల దూరంలోని తన నివాసంలో నిద్రించాడు. అర్ధరాత్రి సమయంలో గొర్రెల మందపై కుక్కల దాడి జరిగినట్లు తెలుస్తోంది. మంగళవారం ఉదయం గొర్రెల దొడ్డి శుభ్రం చేసేందుకు వెంకటరమణ కుమారుడు చలపతి వెళ్లి పరిశీలించగా గొర్రెలు అచేతనంగా పడి ఉండడం, మరికొన్ని గొర్రెలు కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతూ ఉండడం గమనించి పరీక్షించగా 32 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. మరో 10 గొర్రెలు కొట్టు మిట్టాడుతు కనిపించాయి. మృతి చెందిన గొర్రెల శరీరాలపై జంతువుల వంటి గాట్లతో ఛర్మాలు, మాంసం పీక్కుతిన్నట్లు గుర్తించి గ్రామంలోకి అడవి జంతువులు వచ్చే అవకాశం లేదని ఇది కుక్కల దాడిలోనే గొర్రెలు మృతి చెందాయా అని అనుమానంతో వెంటనే పశువుల డాక్టరును పిలిపించారు. పశువుల డాక్టర్ మృతి చెందిన గొర్రెలను పరిశీలించి కుక్కల దాడేనని నిర్ధారించారు. తీవ్ర అస్వస్తతకు గురైన గొర్రెలను ప్రాథమిక చికిత్స నిర్వహించి మెరుగైన చికిత్సకు బి.కొత్తకోట పశువుల ఆసుపత్రికి తరలించారు. ఇతర గొర్రెలకు ముందస్తుగా పశువుల డాక్టర్ వ్యాక్సిన్ వేసి జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మృతి చెందిన గొర్రెల విలువ సుమారు రూ.5లక్షలు ఉంటుందని దీంతో పాటు మరో 10 గొర్రెలు తీవ్రంగా గాయపడి చికిత్సలు పొందుతున్నాయని అవి కూడా బతికే పరిస్థితి లేదని గొర్రెల కాపరి చలపతి విలేకరుల ముందు బోరున విలపించాడు. గొర్రెల మృతి విషయం తెలుసుకున్న సంబంధిత పీఆర్‌వో నరసింహులు, కార్యదర్శి గొర్రెల మృతిపై వివరాలు సేకరించి నష్టపరిహారానికి ఉన్నతాధికారులకు నివేదికలు పంపుతామని తెలిపారు. గొర్రెల పెంపకం జీవనాదారంగా జీవించే ఆ కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని స్థానిక ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

## సీమవాసులను మరోసారి మోసం చేసే ప్రయత్నం లోకేష్ కు తగదు

ఎమ్మెల్యే రాచమల్లు

ప్రొద్దుటూరు జూన్ 13, ప్రభాతవార్త

రాష్ట్రంలో 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు రాయల సీమ వాసులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, మోసం చేసిన వైనాన్ని గుర్తుచేస్తూ రాయలసీమ వాసులను అబద్ధపు హామీలతో మరోసారి మోసం చేసే ప్రయత్నం లోకేష్ కు తగదని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విమర్శించారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ చైర్పర్సన్ ఛాంబర్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిడిపి నాయకులు నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్ర రాయలసీమలో ముగిసిన నేపథ్యంలో బద్వేలు లో జరిగిన బహిరంగ సభలో నారా లోకేష్ రాయలసీమ వాసుల కష్టాలు చూసానని అబద్ధపు హామీలతో రాయలసీమను సస్యశ్యామలం చేస్తా మని మరోసారి సీమ వాసులను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. మీ తండ్రి చంద్రబాబు 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసి రాయల సీమకు చేసిన న్యాయమేమిటో స్పష్టం చేయాలన్నారు. రాయలసీమలో ఒక్క సాగునీటి ప్రాజెక్టు అయినా తీసుకొచ్చారా అని నిలదీశారు మహిళలకు ఇచ్చిన రుణమాఫీ ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు నిర్మించారా ఒక యూనివర్సిటీ నైనా తెచ్చారా అని ప్రశ్నించారు. సీమలో జన్మించి ఉంటే సీమవాసుల కష్టాలు కన్పిస్తే అర్థమవుతాయని హైదరాబాదులో జన్మించిన లోకేష్కు అర్థం కావన్నారు. అసలైన సీమవాసులంటే వైయస్సార్ కుటుంబమని వారితోనే రాయల సీమ అభివృద్ధి సాధ్యమని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో రాయల సీమ పోలీస్ కన్స్టెంట్ అథారిటీ సభ్యులు కొర్ల నాగశేషారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి కౌన్సిలర్ వరికూటి ఓబులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మామిడితోటల్లో కొమ్మల కత్తిరింపు తప్పనిసరి

ఉద్యానవనశాఖ ఏడీ

వీరబల్లి జూన్ 13, ప్రభాతవార్త



రైతులు మామిడి తోటల్లో కొమ్మలు కత్తిరింపులు చేయాలని జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి పి రవీంద్ర బాబు తెలిపారు. మంగళవారం ఆయన మండలంలోని తాటిగుంటపల్లి, గుర్రప్ప గారి పల్లిలలో బాబు అనే మామిడి రైతు తోటలో కొమ్మలు ఎలా కత్తిరించా లనే విషయాన్ని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాయలు కోత తర్వాత మామిడి తోటల్లో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులు వివరించారు. నాణ్యమైన దిగుబడి రావాలంటే మామిడి తోటల్లో కొమ్మలు కత్తిరింపు తప్పనిసరి అని ఎటువంటి కొమ్మలను కత్తిరించాలి అని తెలిపారు ముఖ్యంగా కాయలు కోసిన తర్వాత 7 నుంచి పది రోజులు చెట్లకు విశ్రాంతి నిచ్చి జూలై 15లోగా కొమ్మలు కత్తిరింపులు చేయాలన్నారు. అడ్డదిడ్డంగా పెరిగిన కొమ్మలు ఎండిన కొమ్మలు పూర్తిగా కత్తిరించి తొలగించాలన్నారు. గుబురుగా పెరిగిన చెట్లలో సూర్యరశ్మి, గాలి లోపలికి ప్రసరించేలా తల పైన కొమ్మలను కత్తిరించి తూర్పు, పడమర దిక్కులలో కూడా కొమ్మలను కత్తిరించి గుబురుగా లేకుండా సూర్య రశ్మి, గాలి చెట్ల లోపలికి చేరేలా చేయాలన్నారు. కాయల కోత తర్వాత తోటలో పడి ఉన్న టెంకలను ఎండు పుల్లలను ఏరి కాల్చివేయా లన్నారు. చీడపీడలు ఆశించిన కొమ్మలను కత్తిరింపులు చేయా లన్నారు. కొమ్మల కత్తిరింపులుచేసిన వెంటనే కోసిన చెట్ల కొమ్మల భాగానికి బోర్డు పేస్టు పూయాలని అదేవిధంగా చెట్లు పూర్తిగా తడిచేలాగా మూడు గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు. కత్తిరింపులు తర్వాత చెట్ల వయసును బట్టి ఎరువులు వేయాలన్నారు. ఎరువులను చెట్ల మొదలుకు నాలుగు నుంచి ఐదు అడుగుల దూరంలో చేసిన గాడిలో వేసి మట్టిలో కలిపి నీరు పారించాలన్నారు. ప్రతి మామిడి రైతు డ్రిప్ పద్ధతిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమం నందు ఉద్యాన శాఖ అధికారి వనిత సచివాలయ సిబ్బంది చంద్రశేఖర్, సర్పంచులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న బ్యాగును తిరిగి అప్పగింత

మైదుకూరు జూన్ 13, ప్రభాతవార్త



బస్సులో పోగొట్టుకున్న బ్యాగును వారం రోజుల తర్వాత తిరిగి అప్పగించారు ఆర్టీసీ అధికారులు. ఉద్యోగ రీత్యా సింగపూర్లో ఉంటున్న విశ్వనాధుల ప్రభాకర్ రెడ్డి జూన్ 7వ తేదీన కడప నుండి పోరుమామిళ్ల వెళ్ళుటకు కడపలో బస్సు ఎక్కాడు అనంతరము హడావుడిగా పోరుమామిళ్ల బస్టాండులో బస్సు దిగుతూ తన బ్యాగు మరిచిపోయాడు.బ్యాగులో సింగపూర్ కు సంబంధించిన పాస్పోర్టు, బ్యాంకు డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు, ఒక ల్యాప్టాప్, కంపెనీ ఐడి కార్డులు ఉన్నాయని మైదుకూరు ఆర్టీసీ అధికారులకు తెలిపారు. అనంతరం వారు విచారణ జరిపి బ్యాగ్ తో పాటు వాటికి సంబంధించిన వస్తువులు కనుగొన్నారు. వెంటనే పోగట్టుకున్న వ్యక్తిని పిలిచి మైదుకూరులో పని చేస్తున్న జనరల్ ఏ.డి.సి. ఎం. లక్ష్మయ్య మాకు అందించారని ప్రభాకర్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.పైన తెలిపిన అన్ని వస్తువులు డిపో మేనేజర్ రామ కృష్ణ, సెక్యూరిటీ ఆధికారి విజయలక్ష్మి సమక్షంలో మాకు అందించారని ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

## గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి

మైదుకూరు జూన్ 13, ప్రభాతవార్త



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి మున్సిపాలిటి పరిధిలోని 16, 17 వార్డులలో పర్యటించారు. గడప గడపకు వెళ్లి సంక్షేమ పథకాల అమలు గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు.గత ప్రభుత్వానికి, వైసీపీ ప్రభుత్వా నికి గల తేడాను ప్రజలకు క్లుప్తంగా వివరించారు. సంక్షేమ పథకాల అమలులో సీఎం జగన్ ప్రభుత్వం దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిం దన్నారు. కార్యక్రమంలో మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచూనూరు చంద్ర, వార్డు ఇన్చార్జి రాయుడు. లక్ష్మయ్య, కే.సి లింగన్న, పల్లపోతుల కిరణ్మయి, వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు మున్సిపల్ కమిషనర్ వై. రంగస్వామి. ఏ ఈ నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో ఇండ్లు పూర్తి చేయండి

ఆర్డీఓ ఎంఎస్.మురళి



మదనపల్లె, జూన్ 13 ప్రభాతవార్త :

జగనన్న లేవుట్లలో లబ్దిదారులు సకాలంలో ఇండ్లు పూర్తి చేయాలని ఆర్డీఓ ఎంఎస్.మురళి తెలిపారు. మంగళవారం పట్టణ సమీపంలోని పోతబోలు లేవుట్ను ఆర్డీఓ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్దిదారులు ఇండ్లు నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి బిల్లులు కూడా సకాలంలో చెల్లించడం జరుగు తుందన్నారు. లేవుట్లలో మౌళిక వసతుల కల్పనకు కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. ముఖ్యంగా విద్యుత్, రోడ్లు, నీటి వసతి కల్పించడం జరుగు తుందన్నారు. ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇండ్ల నిర్మాణ వేగవంతానికి హౌసింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికి ఇండ్లు నిర్మాణాలు ప్రారంభిం చని వారికి అవగాహన కల్పించి పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఆయన కోళ్ళబైలు జగనన్న లేవుట్ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ దీనదయాల్ రాజు, వర్క్ఇన్స్పెక్టర్ ఈశ్వర్రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## రావులపల్లె చెరువు సమీపంలో దుర్గంధం

ఖాజీపేట జూన్ 13, ప్రభాతవార్త



ఖాజీపేట నుండి రోజు వేల మంది ప్రయాణికులు వాహనాలలో కడప కు వెళుతున్న వారికి రావులపల్లె చెరువు సమీపిస్తే దుర్గంధంతో ముక్కులు మూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది దీనికి ప్రధాన కారణం ఖాజీపేట లో చికెన్ సెంటర్ వ్యాపారస్తులు కోళ్ల వ్యర్థాలను తీసుకెళ్లి అక్కడ పడేయడం తో ఈ పరిస్థితి తలెత్తింది. రావులపల్లి చెరువులో లక్షలు పెట్టి చేపలు పెంచుతున్నమని ఈ వ్యర్థాలను నీటిలో పడ వేయడం వల్ల చేపలు చనిపోవడంతో పెద్ద ఎత్తున నష్టం వాటిల్లుతుందని చేపల పెంపకం దారులు వాపోతున్నారు. ఇదంతా ఒక ఎత్తైతే దారిలో వెళ్లే ప్రయాణికులు కోడి ఈకలు వాటి వ్యర్థాల వల్ల యాక్సిడెంట్లకు గురవు తున్నామని అసహనం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారి నిర్వహణ చేస్తున్న వారు సమీపంలో ఉన్న వీటిని పడవేసే వారిపై ఎలాంటి చర్యలు తీసు కోక పోవడం విశేషం. కోడి వ్యర్థాలను పడవేసేవారు ఇప్ప టికైనా సహృదయం తో జనావాస ప్రాంతాలకు దూరంగా పడవేస్తే ప్రజలకు మేలు చేసిన వారవుతరని ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసు కోవాలని వాహనదారులు అభిప్రాయపడుతున్నారు.

## డా॥ బిజేఎస్ఆర్, సుభాష్ గాయత్రి కళాశాల విద్యార్థుల ప్రతిభ

బద్వేలు అర్బన్, జూన్ 13 ప్రభాతవార్త :



రాష్ట్ర వ్యాప్తంగా వెలువడిన ఇంటర్మీడియేట్ సప్లిమెంటరీ ఫలితాలలో పట్టణంలోని డా॥ బిజేఎస్ఆర్ సుభాష్ గాయత్రి జూనియర్ కళాశాలల విద్యార్థులు ప్రతిభ చూపి కళాశాలతో పాటు తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకువచ్చారని కళాశాల యాజమాన్యం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలనే లక్ష్యంతో ముందుకు పోవాలని, ఉత్తమ ఫలితాల ద్వారా అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చని తెలియజేశారు. బిజేఎస్ఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి.వీర శేఖర్ రెడ్డి, సుభాష్ గాయత్రి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.సుబ్బ రాయుడు విద్యార్థులను అభినందించారు. ఇంటర్మీడియేట్ ఫలితాలలో ఎంపీసి విభాగంలో షేక్ మసీరా భాను 470కి గాను 464 మార్కులు సాధించగా, యం.వంశీ వర్ధన్ రెడ్డి 464, ఆర్.పీరాన్ బాష 463, టి.వి.నిఖిల్ 462, పి.స్రవంతి 462, షేక్ రుహీనాజ్ 461, జి.సుప్రజ్ఞశ్రీ 460, కె.మంజులశ్రీ 460, పి.లక్ష్మి 460 మార్కులు సాధించి అగ్రగామిగా నిలిచారన్నారు. బైపిసి విభాగంలో జి.శృతిక 440 మార్కులకు గాను 426 మార్కులు సాధించి టౌన్ ఫస్ట్ రావడం జరిగిందని, జి.శాలిని 419, వై.వర్షిని 417, షేక్ సమీరా 415, ఎ.మౌనిక 413, ఎన్.ప్రముఖి జోష్పిన్ 404, ఎ.నవ్య 403 మార్కులు సాధించి టౌన్ టాప్గా నిలిచారని, 400కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 61 మంది పైగా ఉన్నారని, ఇంకా బద్వేలు నియోజకవర్గ స్థాయిలో అత్యధిక పాస్ పర్సంటేజీ సాధించేందుకు ముందంజలో ఉన్నట్లు యాజమాన్యం తెలియజేశారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను తల్లిదండ్రులతో పాటు కళాశాల అధ్యాపకులు శివశంకర్ రెడ్డి, గురవయ్య, సుదర్శన్రెడ్డి, వినోద్, జయపాల్, పోలిరెడ్డి, నరసింహ, మస్తాన్రెడ్డి, సురేష్బాబు, రామకృష్ణ, జాకీర్హుస్సేన్, రాయుడు, సురేష్ అభినందించారు.

## వ్యక్తి మృతి

వాల్మీకిపురం, జూన్ 13 ప్రభాతవార్తః



ఆటో బోల్తాపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని తాటిగుంట పల్లె వద్ద మదనపల్లె- తిరుపతి జాతీయ రహదారిలోని డొడ్ల డైరీ సమీపంలో మంగళవారం జరిగింది. వివరాలు కేవీ.పల్లె మండలం సొరకాయలపేట పంచాయతీ మిన్నంరెడ్డిగారిపల్లె కు చందిన కె.రమణ(48) ఎర్రగడ్డల వ్యాపారం చేస్తూ జీవనం సాగించేవారు. ఈక్రమంలో ఇదే ప్రాంతానికి చెందిన ఆటోను బాడుగకు తీసుకుని మంగళవారం మదనపల్లె నుంచి ఎర్రగడ్డ లోడు వేసుకుని వీరిద్దరు కేవీ.పల్లెకు బయలుదేరారు. మార్గమధ్యంలోని డొడ్ల డైరీ వద్ద ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి ఆటో బోల్తాపడింది. ఈప్రమాదంలో వెనుక వైపు కూర్చొని ఉన్న రమణ కిందపడిపోవడంతో పాటు అతనిపై ఎర్రగడ్డలు మూటలు పడిపోవడంతో అక్కడికక్కడే మతిచెందాడు. ఈప్రమాదంలో డ్రైవరు సంజీవ స్వల్ప గాయాలతో ప్రాణాలతో బయటపడ్డారు. రమణ మతదేహాన్ని పంచనామా నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్సై నాగేశ్వరరావు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మండల అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

జడ్పీటీసీ గజ్జల శ్రుతి శీనురెడ్డి

కేవీ.పల్లె, జూన్ 13ప్రభాతవార్తః



మండలం మారుమూల ప్రాం తం అటవీ ప్రాంతంలో మండల పరిధిలోని మారుమూల గ్రామాలు అభివద్ధి చేసేందుకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కేవీ. పల్లె జడ్పీటీసీ సభ్యురాలు గజ్జల శీనురెడ్డి వైసీపీ యువ నాయకులు గజ్జల శీనురెడ్డిలు మంత్రి పెద్దిరెడ్డిని మంగళవారం తిరుపతిలోని స్వగహంలో కలిసి మండలానికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరినట్లు వారు తెలిపారు. ఇప్పటికే మండలంలో వైసీపీ ప్రారంభమైనప్పటి నుంచి అనేక రకాల అభివద్ధి కార్యక్రమాల కోసం నిధులు మంజూరు చేశారని అయితే మారుమూల ప్రాంతం కావడంతో ప్రత్యేక నిదులతో మండలాన్ని అభివద్ధి చేయాలని మండల పరిధిలోని గ్రామాలలో వైసీపీ కాంగ్రెస్ పార్టీకి బలమైన కార్యకర్తలు ఉండటంతో వారికి చేయూతనిచ్చేందుకు పలు రకాల అభివద్ధి కార్యక్రమాలు నిర్వహించాలని గతంలో అయితే కూలీలకు ఉపాధిలేక వలసలు వెళ్లేవారని అలాగే నాటుసారా పై ఆధారపడి బ్రతుకుతుండేవారని వైసీపీ అధికారంలోకి వచ్చిన అనంతరం వలసలు తగ్గడంతో పాటు నాటుసారా విక్రయాలు తగ్గుముఖం పట్టాయని వారికి ఉపాధి కోసం అనేక రకాల ఉపాధి పనులు వైసీపీ తలపెట్టిందని వారు తెలిపారు. దీనిపై మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్పందించి వీరి సమస్యలపై సానుకూలంగా స్పందించి ప్రత్యేకమైన నిధులు మంజూరుచేస్తామని హామీ ఇచ్చినట్లు గజ్జల శ్రుతి శీనురెడ్డిలు తెలిపారు. ఈకార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నట్లు తెలిపారు.

## వైవీయూలో నృత్య, సంగీత కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

వైవీయూ జూన్ 13, ప్రభాతవార్త

యోగి వేమన విశ్వవిద్యాలయం లో కూచిపూడి నృత్యం, కర్నాటక సంగీతం, కీబోర్డ్ సర్టిఫికెట్ కోర్సులలో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు వైవీయూ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.రఘునాథ రెడ్డి తెలిపారు.కోర్సులకు సంబంధించిన వివరాలకు www.yogivemanauniversity.ac.inలో 9492345419 నెంబర్కి ఫోన్ చేసి సంప్రదించాలన్నారు. పదేళ్ళు నిండిన వారు ఎవరైనా ఈ కోర్సులలో చేరడానికి అర్హులు అని తెలిపారు. తరగతులు కడప నగరంలోని శ్రీహరి డిగ్రీ కళాశాలలో ప్రతిరోజూ సాయంత్రం 5:00 గంటల నుంచి 7:00 గంటల వరకు జరుగుతాయి. ఆసక్తిగల విద్యార్థులు ఈ నెల 20 వ తారీఖు లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## బ్రిగేడియర్ సోమశేఖర్ నేడు కడప పర్యటన

కడప, జూన్ 13 ప్రభాతవార్త :

బ్రిగేడియర్ సోమశేఖర్ ఎస్.ఎం. డిప్యూటి జిఓసి, టౌస ఇసిహెచ్ఎస్ కడప పాలిక్లినిక్కు 15వ తేదీ పర్యటిస్తారని, పాలిక్లినిక్ నందు మాజీ సైనికుల మరియు మాజీ సైనిక వితంతువులు వారి సమస్యలను తెలుపవచ్చునని మాజీ సైనికుల అధ్యక్షులు జెడ్. పిలిప్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని మాజీ సైనికులు వారి వితంతువులు గురువారం ఉదయం పాలిక్లినిక్ వచ్చి వారి సమస్యలను తెలువచ్చునన్నారు.

## విద్యాదీవెన విద్యార్థులకు ఓ వరం

కౌన్సిలర్ గిరిజా సాయిశేఖర్రెడ్డి

మదనపల్లె, జూన్ 13 ప్రభాతవార్త :



జగనన్న విద్యాదీవెన విద్యార్థులకు ఓ వరంలాంటిదని కౌన్సిలర్ గిరిజా సాయి శేఖర్రెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని 23వ వార్డు పరిధిలోని బెంగుళూరు రోడ్డులో ఉన్న నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ నందు జగనన్న విద్యా కానుక కిట్లు కౌన్సిలర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా విద్యార్థుల కోసం ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్రెడ్డి విద్యాదీవెన కిట్లును పంపిణీ చేయడం జరిగిందన్నారు. పాఠశాలలో 465మంది విద్యార్థులకు ఈ కిట్లును పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నాగసులోచన, సదాశివరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మదనపల్లెలో భారీ అగ్నిప్రమాదం

మదనపల్లెక్రైం, జూన్ 13 ప్రభాతవార్త :

మదనపల్లె కదిరిరోడ్డులోని రెడ్డీస్కాలనీలో ఉన్న ఓ గుజిడిలో సోమవారం రాత్రి అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో రూ.లక్షకు పైగా ఆస్థినష్టం వాటిల్లింది. అగ్నిమాపక అధికారులు సకాలంలో మంటలను అదుపుచేయడంతో మంటలు అదుపులోకి వచ్చి నష్టం తీవ్రత తగ్గింది. అగ్నిప్రమాదం విషయం తెలియగానే వన్టౌన్ సిఐ మహబూబ్బాషా సిబ్బందితో సంఘటనా స్థలికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలపై ఆరాతీశారు. అగ్నిమాపక అధికారులు మంటలను అదుపు చేసినట్లు తెలిపారు.

## హెల్పింగ్మైండ్ సంస్థచే రక్తదాతలకు ఉప్పు ఆర్టువేసి శుభాకాంక్షలు

మదనపల్లెక్రైం, జూన్ 13 ప్రభాతవార్త




గత పదేళ్ళ నుండి రక్తదానంతో పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న హెల్పింగ్మైండ్స్ స్వచ్ఛందసంస్థ సేవా సంస్థ ప్రపంచ రక్తదాతల దినోత్సవం నిర్వహించారు. ఈ దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందుగా సాల్ట్తో ఆర్ట్ వేసి రక్తదాతలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు అబూబక్కర్ సిద్దిక్ మాట్లా డుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి తలచిన వెంటనే రక్తదానం చేసిన రక్తదాతలకు యోధ మార్షల్ఆర్ట్స్ అకాడమి సతీష్వారి సహకారంతో ఆర్టువేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో హెల్పింగ్మైండ్ సభ్యులు కిరణ్, అమీన్, ఖాజా, సయ్యద్, దినకర్ పాల్గొన్నారు.

## చెట్టునుంచి పడి యువకునికి గాయాలు

మదనపల్లెక్రైం, జూన్ 13 ప్రభాతవార్త :

ఈత కొడుతున్న వ్యక్తి బట్టలను కోతి తీసుకొని చెట్టుపైకి వెళ్ళడంతో బట్టల కోసం యవకుడు చెట్టెక్కి కిందపడిన సంఘటన మదనపల్లెలో చోటుచేసుకొంది. మదనపల్లె రూరల్ ప్రాంతంలోని వలసపల్లె గుట్టకిందపల్లెకు చెందిన ఓ డ్రైవర్ సోమవారం ఈత ఆడుతుండగా ఓ కోతి(వానరం) యవకుని బట్టలు తీసుకొని చెట్టు ఎక్కి కూర్చొంది. అది గమనించిన యువకుడు బట్టల కోసం కోతి ఎక్కిన చెట్టును ఎక్కి అకస్మాత్తుగా జారి కిందపడ్డాడు. దీంతో శరీరానికి, చేతులకు, తీవ్ర గాయాలయ్యాయి. ఇది గమనించిన కుటుంబీకులు జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్సలు చేయిస్తున్నారు.

## మిట్స్లో సివిల్ ఇంజనీర్లకు అవగాహన సదస్సు

కురబలకోట, జూన్ 13 ప్రభాతవార్త :



మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో సివిల్ విభాగంకు చెందిన వారికి మెటీరియల్ అండ్ క్వాలిటి టెస్టింగ్పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి సుమారు 60మంది ప్రైవేటు ఇంజనీర్లు అధునాత కాంక్రిట్ ల్యాబ్, సాయిల్ ల్యాబ్, హైవే ల్యాబ్, మోడల్ టెస్టింగ్ ల్యాబ్ వంటివాటిని సదర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ తమ కళాశాలలో అత్యాధునిక టెక్నాలీజీతో ప్రస్తుతం మార్కెట్లో ఉన్న సివిల్ ఇంజనీరింగ్కు సంబంధించిన బేరింగ్ కెపాసిటి, సిమెంటు నాణ్యత, రాళ్ళ సామర్థ్యం ఇసుక నాణ్యత వంటి వాటిని నాణ్యతా ప్రమాణలకు అనుగుణంగా జరుపబడునని తెలిపారు. కార్యక్రమంలో అసోసియేట్ డీన్ తులసీరామ్ నాయుడు, అసిస్టెంట్ ప్రొపెసర్లు డాక్టర్ జైస్వాల్, డాక్టర్ సుధీర్ పాల్గొన్నారు.

## నేడు చౌడేశ్వరి జాతర

రామసముద్రం, జూన్ 13

ప్రభాతవార్త



మండలంలోని గుంతలపేట గ్రామం లో శ్రీ చౌడేశ్వరీ దేవి వార్షికోత్సవం సంద ర్భంగా జాతర ఘనంగా నిర్వహించ నున్నారు. ఈ జాతర బుధ, గురు వారాల్లో రెండు రోజులు పాటు నిర్వహించ నున్నా రు. బుధవారం ఉదయం 5గంటలకు ధ్వజా రోహణం, గణపతిపూజ, 8గంటలకు అమ్మవారికి అభిషేకం, కుంకు మా ర్చన, మంగళహారతి, సాయంత్రం 5గంటలకు శ్రీచౌడేశ్వరిదేవికి దీపో త్సవం వైభవంగా జరపడునని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ వ్యవ స్తాపక దర్మకర్త నారాయణ, ఆలయ ధర్మకర్త, అరుణ్కుమార్, శివరామ్బాబు, గంగాధర్, వెంక టాచలపతి, ముని, రామప్ప, వెంకటేష్, వెంకటరమణ, అప్పయ్య, పాల్గొన్నారు.

## రాయలసీమలో దిగ్విజయంగా యువగళం పాదయాత్ర : పర్వీన్ తాజ్

బి.కొత్తకోట, జూన్ 13,

ప్రభాతవార్త:



తెదేపా యువ రత్నం నారా లోకేష్ యువగళం పేరుతో రాయలసీమ జిల్లాలోని కుప్ప నుంచి ప్రారంభించిన మహా పాదయాత్ర రాయలసీమలో దిగ్విజయంగా పూర్తి చేసి రికార్డును తిరగ రాసినట్లు రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యనిర్వాహక కార్యదర్శి పర్వీన్ తాజ్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ గత గత 124 రోజులుగా సాగిన సుధీర్ఘ పాదయాత్ర రాయలసీమ జిల్లాలోని 52 నియోజకవర్గాల్లో 44 నియోజకవర్గాల మీదుగా సాగడం పార్టీ శ్రేణులను ఆనంద డోలికల్లో ముంచినట్లు చెప్పారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 14కు 14 నియోజకవర్గాలు, ఉమ్మడి అనంతపూర్ జిల్లాలో 14కు 9 ఉమ్మడి కర్నూలు జిల్లాలో 14కు 14, ఉమ్మడి కడప జిల్లాలో 10కి 7 నియోజకవర్గాల్లోనూ నారా లోకేష్ పాదయాత్ర జరిగినట్లు వివరించారు. సీమలో 1587 కి.మీ పాదయాత్ర పూర్తి చేసిన నారా లోకేష్ 108 మండలాలు, 943 గ్రామాలను సుడిగాలి పర్యటన చేసినట్లు చెప్పారు. రాష్ట్ర చరిత్రలో ఇది ఒక రికార్డు కనిపించిందని సీమ జిల్లాలో ఇన్ని రోజులు, ఇన్ని కిలో మీటర్లు నడిచిన నాకుడు లేరని అన్ని వర్గాల ప్రాంత ప్రజలతో మమేకమై వారి సాధక బాధల్ని ఆకలింపు చేసుకున్నట్లు తెలిపారు. ఆ సమస్యల ఫలితమే మాజీ సీఎం చంద్రబాబునాయుడు ప్రకటించిన జన రంజకమైన మేనిఫెస్టోనే నిదర్శనమన్నారు. తాతకు తగ్గ మనవడిగా, తండ్రికి తగ్గ తనయుడిగా, యువతరం నాయకుడిగా, భవిష్యత్తుకు బాసటగా ఎదగాలని లోకేష్ తలపెట్టిన నాలుగు వేల కి.మీ 400 రోజులు పూర్తి స్థాయిలో పాదయాత్ర విజయవంతం కావడానికి ఆ దేవదేవుడు సహకారం ఉండి ఆయురారోగ్యాలను అల్లా ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టా చంద్రమోహన్రెడ్డి పాల్గొన్నారు.

## సరైన పింఛను ఎంపికకు ఉద్యోగికి అవకాశం ఇవ్వాలి

ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 13 ప్రభాతవార్త :

తనకు సరైన పింఛను పథకం ఏదో ఎంపిక చేసుకోవడానికి ఉద్యోగికి అవకాశం కల్పించాలని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. సీపీఎస్ రద్దు చేయకుండా జీపీఎస్ అనే కొత్త పథకాన్ని ప్రభుత్వం తీసుకురావడాన్ని ఆయన తప్పుపట్టారు. జీపీఎస్ సీపీఎస్ కంటే మెరుగైనదేమి కాదని, దీని వల్ల ఉద్యోగులకు ఎటువంటి లాభం ఉండబోదన్నారు. జిపిఎఫ్ నిర్వహణ ఆడిటర్ అండ్ జనరల్ పరిధిలో, సీపీఎస్ నిర్వహణ పిఎఫ్ ఆర్డియే పరిధిలో ఉంటే ఈ జీపీఎస్ నిర్వహణ దేని పరిధిలోకి వస్తుందని ఆయన ప్రశ్నించారు. ఓపీఎస్ కన్నా జీపీఎస్ మేలు అంటునప్పుడు తనకు తగిన పింఛను పథకం ఎంపికకు ఉద్యోగికే అవకాశం ఇవ్వొచ్చుకదా అన్నారు. సీపీఎస్ రద్దు చేతకాకుంటే అలాగే కొనసాగించాలి కాని ఇలా దేశంలో ఎక్కడా లేని నిరుపయోగమైన జీపీఎస్ను ప్రవేశపెట్టడమేమిటన్నారు. ఈ జిపిఎస్ వల్ల ప్రభుత్వానికి తక్షణం ప్రతిఏటా సుమారు మూడువేల కోట్ల రూపాయలు ఆదా అవుతుంది. సీపీఎస్ అలాగే ఉంటే కనీసం రాబోవు ప్రభుత్వాలైనా రద్దుచేసే అవకాశం ఉంటుందన్నారు.

## ఇంటిముందు చెత్త వేసిందని దాడి

మదనపల్లెక్రైం, జూన్ 13 ప్రభాతవార్త :

చెత్త ఇంటిముందు వేసిందని ఓ మహిళపై పొరుగింటి వారు దాడిచేసి గాయపరిచిన సంఘటన మంగళవారం మదనపల్లెలో జరిగింది. బాధితురాలు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక శివాజినగర్లో కాపురం ఉంటున్న రాజశేఖర్ భార్య మేరీ(35) చెత్త పక్క ఇంటి ముందుకు వేసిందని ఆగ్రహంతో పొరిగింటి వారు దాడిచేసి గాయపరిచారు. బాధితురాలిని కుటుంబసభ్యులు జిల్లా ఆసుపత్రికి తరలించి రెండవ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## నారా లోకేష్కు యువగళం జ్ఞాపిక అందజేత

ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 13 ప్రభాతవార్త :



వైఎస్.జగన్ నేతృత్వంలోని వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రప్రజలు పడుతున్న పాట్లు గుర్తిస్తూ, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ప్రజాసమస్యలు పరిష్కరించే దిశగా రాష్ట్రప్రజలందరితో మమేకమవుతూ, వారి కష్టనష్టాలను విచారిస్తూ వారిని పరామర్శిస్తూ, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని చక్కటి ప్రణాళికలు రూపొందిస్తూ, వైసిపి నాయకుల ఆగడాలను సైతం అలుపెరుగని యోధుడిలా ఎదుర్కొంటూ 4000 కిలోమీటర్లు 400 రోజులు అంటూ చేపట్టిన యువగళం పాదయాత్రలో భాగంగా కడప పార్లమెంట్ పరిధిలోని ఆరు నియోజకవర్గాలను కలుపుకుంటూ, దాదాపు 18 రోజుల పాటు సుమారు 270 కిలోమీటర్లు సాగి మరో జిల్లాలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి,నారా లోకేష్ పాదయాత్ర ఎటువంటి అడ్డంకులు లేకుండా దిగ్విజయంగా పూర్తిచేయాలని ప్రొద్దుటూరు పట్టణ నందమూరి యువసేవాసమితి ఆధ్వర్యంలో కడప పార్లమెంటరీ తెలుగుదేశంపార్టీ వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్, ప్రొద్దుటూరు నియోజకవర్గ సిబిఎన్ ఆర్మీ ఇన్ఛార్జ్ సి.జె.వెంకటసుబ్బయ్యలు ఆయనకు యువగళం పాదయాత్ర యొక్క జ్ఞాపికను అందజేసారు.

## సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్ సేవలు

కలెక్టర్ విజయ్రామరాజు

కడప జూన్ 13, ప్రభాతవార్త



జిల్లాలోని 65 గ్రామ, వార్డు సచివాలయాల్లో.. ప్రజల ముంగిళ్ళ లోనే రిజిస్ట్రేషన్ సేవలు ప్రారంభమయ్యాయని.. ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ వద్ద.. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ వారు రూపొందించిన 'ప్రజల ముంగిటకు రిజిస్ట్రేషన్ సేవలు' పోస్టర్లు, బ్రోచర్లు, కరపత్రాలను జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇకమీదట గ్రామ స్థాయిలోనే సచివాలయాల ద్వారా ప్రజలు రిజిస్ట్రేషన్ సేవలను పొందవచ్చన్నారు. దస్తావేజుల రిజిస్ట్రేషన్ (ఇంటి స్థలం, వ్యవసాయ భూములు, వీలు నామాలు, దత్తత) ప్రక్రియలు స్థానికంగానే చేయించుకునే అవకాశంతో పాటు ఈసీ (ఎన్ కంబర్స్మెంట్ సర్టిఫికెట్), డాక్యుమెంట్ నకలు, భూముల మార్కెట్ విలువ వివరాలు పొంద వచ్చన్నారు. ప్రత్యేక వివాహాల రిజిస్ట్రేషన్ వంటి సేవలు కూడా లభిస్తాయన్నారు. కార్యక్రమంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ డి.ఐ.జి. బి.శివరాం, జిల్లా రిజిస్ట్రార్ పి.వి.ఎన్. బాబు పాల్గొన్నారు.

## అమీర్బాబుకు సత్కారం..

కడప వైద్యవిభాగం, జూన్ 13,

ప్రభాతవార్త:



ఆర్ఆర్ రాయల్ రషీద్ సంఘం ఆధ్వర్యంలో వి.ఎస్.అమీర్బాబును మంగళవారం ఘనంగా సత్కరించారు. రక్తదానం ఒకరికి ప్రాణ దానమని గత 4 సంవత్సరాలుగా కోవిడ్ 19 సమయంలో ఎన్టీఆర్ వర్ధంతి, జయంతి రోజుల్లో తన వంతుగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి ఎంతో మంది రక్తదాతలను తయారు చేసిన కడప టీడీపీ నియోజకవర్గ ఇన్ఛార్జి వి.ఎస్.అమీర్బాబును టీడీపీ సిటీ ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య జూన్ 14వ తేదీ రక్తదాన శుభ సందర్భంగా ఘనంగా మెమెంటో ఇచ్చి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కొండా సుబ్బయ్య మాట్లాడుతూ అమీర్బాబు అమీర్ బాబు గత 4 సంవత్సరాలుగా ఎన్టీఆర్ సర్కిల్ నందు స్వర్గీయ మాజీ సీఎం ఎన్టీఆర్ వర్ధంతి జయంతి కార్యక్రమాల్లో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి ఎంతో మంది యువతను రక్తదాతలుగా ప్రోత్సహించారని కొనియాడారు. రాబోయే రోజుల్లో అమీర్బాబు సహకారంతో ఇలాంటి రక్తదాన శిబిరాలు మరిన్ని ఏర్పాటు చేయాలని కొండా సుబ్బయ్య కోరారు. ఈ కార్యక్రమంలో రాయల్ రషీద్ సంఘ అధ్యక్షులు అబ్దుల్ రాయల్ కరీముల్లా జిల్లా టీడీపీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు నాదెళ్ల దస్తగిరి, నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్, నగర యువజన అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, డివిజన్ ఇన్ఛార్జిలు బండి శేఖర్, కొండ్రెడ్డి జనార్ధన్రెడ్డి, నాసిర్ అలీ తదితరులు పాల్గొన్నారు

## ఏఐఎస్ఏ రాయచోటి ఏరియా నూతన కమిటీ ఎన్నిక

రాయచోటి, జూన్ 13ప్రభాతవార్త:



రాయచోటి పట్టణంలోని ఎఐఎస్ఎ కార్యాలయంలో మంగళవారం ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ రాయచోటి ఏరియా ముఖ్య నాయకుల సమావేశం ఏఐఎస్ఎ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల లవకుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎఐఎస్ఏ రాయచోటి ఏరియా అధ్యక్ష కార్యదర్శులుగా టి. సతీష్కుమార్, షేక్ సమీర్, ఉపాధ్యక్షులుగా సికింధర్, సహాయ కార్యదర్శిగా సునీల్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఏఐ ఎస్ఎ జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల లవకుమార్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ పాలక ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ నిర్విరామంగా కొన్ని సంవత్సరాలుగా అనేక పోరాటాల ద్వారా విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ వారికి అండగా నిలుస్తూ వారి సమస్యల్లో పాలుపంచుకుంటూ ముందుకు వెళ్తున్న ఏకైక విద్యార్థి సంఘం ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ విద్యార్థి సంఘం అన్నారు. అనంతరం ఎఐఎస్ఎ రాయచోటి ఏరియా కమిటీగా నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ మమ్మల్ని నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన జిల్లా నాయకత్వానికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్ లో విద్యార్థుల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ విద్యారంగ సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు.

# కీ॥శే॥ చాహుస్సేన్‌బీ సేవలు మరువలేనివి

**బద్వేలు అర్బన్, జూన్ 13 ప్రభాతవార్త :**



వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు, 8వ వార్డు ఇన్‌ఛార్జ్ బోయలకుంట్ల ఖాజావలి, దాదాపీర్ తల్లి కీ॥శే॥ బోయలకుంట్ల చాహుస్సేన్ బీ ద్వితీయ వర్ధంతి పురస్కరించుకొని మైదుకూరు రోడ్‌లోని చలివేంద్రం వద్ద సుమారు 500 మందికి పైగా మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని పబ్బతి హజరత్, బోలా నారాయణ, కంబాల బుజ్జి, స్టూడియో మస్తాన్, ఉదయ్, బాబు, ఖాదర్‌వల్లి, జీన్స్ టైలర్ ఖాజా గౌస్, పిన్నిబోయిన వెంకటరత్నం, సగళా సురేష్ బాబు, ఉదయగిరి మాబు చేతుల మీదుగా పలువురు ప్రజలకు వితరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మంచితనానికి మారుపేరుగా ఉంటూ పలువురు ప్రజల మన్ననలు పొందిన కీ॥శే॥ చాహుస్సేన్ బీ జ్ఞాపకార్థం వారి కుమారులు వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు, 8వ వార్డు ఇన్‌ఛార్జ్ బోయలకుంట్ల ఖాజావలి, దాదాపీర్ మజ్జిగ వితరణ కార్యక్రమం చేపట్టడం సంతోషకరం అన్నారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు.

# గౌతం కళాశాల విద్యార్థుల ప్రతిభ

**బద్వేలు అర్బన్, జూన్ 13 ప్రభాతవార్త :**



2023 మే నెలలో జరిగిన ఇంటర్మీ డియేట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలలో గౌతం జూనియర్ కళాశాల విద్యార్థులు మార్చిలో వచ్చిన మార్కుల కన్నా ఎక్కువ మార్కులు సాధించి టౌన్ ఫస్ట్‌గా ప్రభంజనం సృష్టించారు. ఆర్.భూమిక ఎంపీసి విభాగం 470కి గాను 465 మార్కులు, ఎ.శశికళ 470కి 463 మార్కులు, కె.సి.సమత 470కి 463 మార్కులతో అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ఈ విజయానికి కారకులైన విద్యార్థులకు, అధ్యాపక బృందానికి, సహకరించిన తల్లిదండ్రులకు, రెండు దశాబ్దాలుగా మా పై నమ్మకంతో ప్రోత్స హిస్తున్న బద్వేలు పట్టణ ప్రజలకు గౌతం జూనియర్ కళాశాల కరస్పాం డెంట్ పంగా సౌజన్య లక్ష్మీ, ప్రిన్సిపాల్ రవికుమార్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. విద్యార్థులకు నింతర పర్యవేక్షణ, అనుభవజ్ఞులైన అధ్యాపకులచే నాణ్య మైన విద్యాబోధనలు చేయడంతోనే నేటి ఫలితాలు రావడానికి కారణం అన్నారు.

# వేంపల్లెలో రోడ్ల దుస్థితి చూడండి

**వేంపల్లె, జూన్ 13, ప్రభాతవార్త :**



రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం వచ్చి నాలుగేళ్లు పూర్తయినా వేంపల్లె మండలంలో రోడ్ల దుస్థితి దారుణంగా ఉందని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టరు ఎస్ఎండి షబ్బీర్, జిల్లా రైతు అధ్యక్షుడు అన్నారెడ్డి బాలస్వామిరెడ్డి, జిల్లా పార్లమెంట్ ఉపాధ్యక్షుడు జగన్నాథరెడ్డి అన్నారు. మంగళ వారం వారు మాట్లాడుతూ వేంపల్లె మండలం లోని గ్రామాల్లో కానీ, వేంపల్లెలో కానీ ఈ నాలుగేళ్లలో ఒక్క సిమెంటు రోడ్డు కూడా వేయలేని పరిస్థితిలో వైకాపా ప్రభుత్వం ఉందన్నారు. బాగున్న సీసీ రోడ్లను అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణాల పేరుతో, పల్లెల్లో వాటర్‌గ్రిడ్ కోసం బాగున్న సీసీ రోడ్లను సైతం పగలగొట్టి గుంతల మయంగా తయారు చేశారన్నారు. ప్రజలు తమ ఇళ్లకు కానీ, వీధుల్లో బైకుల్లో వెళ్తూ పడి కాళ్ళు, చేతులు విరగ్గొట్టుకున్న సంఘటనలు కూడా జరిగాయన్నారు. రాబోయేది వర్షాకాలం కాబట్టి ఈ రోడ్ల దుస్థితి అధ్వానంగా తయా రయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ ప్రభుత్వంలో మాటలే తప్ప చేతుల నిధులు ఇవ్వకుండా ఒక పని కూడా రాదని ఇప్పటికైనా నిధులు విడుదల చేసి రోడ్ల నిర్మాణాన్ని చేపట్టి ప్రజల బాధలను తీర్చాలని కోరారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు గోటూరు నాగ భూషణం, మండల మైనార్టీ ప్రధాన కార్యదర్శి మహబూబ్‌షరీఫ్, గొల్లల గూడూ రు మాజీ సర్పంచి రవికుమార్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, చిన్నబ్బి, పాల్గొన్నారు.

# పాఠశాలల రూపురేఖలు మార్చిన సీఎం జగన్

**వేంపల్లె, జూన్ 13, ప్రభాతవార్త :**



రాష్ట్రంలో పాఠశాలల రూపురేఖలు మార్చిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వేంపల్లె ఎంపీటీసీ సభ్యుడు హంతుల్లా ఖాన్ కొనియాడారు. మండలంలోని చింతల మడుగుపల్లెలో మంగళవారం జగనన్న విద్యాకానుకను విద్యార్థులకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమ్మఒడి, జగనన్న విద్యాదీవెన, జగనన్న విద్యాకానుక, జగనన్న వసతిదీవెన పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ మెంబరు హాసనయ్య, వార్డు మెంబరు బాలరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేడు రాచమల్లు వారి రాజన్న ఉచిత భోజనం ప్రారంభం

**ప్రొద్దుటూరు జూన్ 13, ప్రభాతవార్త**



ప్రొద్దుటూరు నియోజక వర్గంలోని పేద ప్రజలకు నిరాశ్రయు లకు చుట్టుప్రక్కల ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికులకు అవసరమైన వారికి కడుపునిండా భోజనం పెట్టాలన్న గొప్ప సంకల్పంతో రాజ మల్లు వారి రాజన్న ఉచిత భోజనం కార్య క్రమాన్ని నేడు లాంచనంగా ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రోజు వచ్చిన ప్రతి ఒక్కరికి భోజన సదుపాయం కల్పించాలన్న గొప్ప సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. మొదటగా మార్కెట్లో బుధవారం వంటశాలను ప్రారంభించి రాజన్న ఉచిత భోజన కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమానికి వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని గొప్ప ఆలోచనతో ప్రారంభిస్తున్న రాచమల్లు వారి రాజన్న భోజనం కార్యక్రమం నిర్విరామంగా నిరాటంకంగా కొనసాగాలని ఆకర్షించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్య క్రమాన్ని భవిష్యత్తులో అది సంవత్సరాలు నిరాటంకంగా నిర్వహించాలన్నదే తన లక్ష్యమని తెలిపారు.

# ప్రకృతి వ్యవసాయం రైతుకు లాభదాయకం

**వాల్మీకిపురం, జూన్ 13 ప్రభాతవార్తః**



ప్రకతి వ్యవసాయంలో ఘన జీవామతం వాడడం వలన పంటలకు ఎంతో మేలని ప్రకతి వ్యవసాయ మండల కమ్యూనిటీ రీసోర్సు పర్సన్ రెడ్డిబాషా అన్నారు. మండలంలోని బూడిదవేడు పంచాయతీలోని రైతులకు మంగళవారం ప్రకతి వ్యవసాయరంగంలోని రైతులకు మంగళవారం ఘనజీవామతం వలన కలిగే ప్రయోజనాలను క్షేత్రస్థాయిలో ప్రయోగాత్మకంగా చేసి చూపించి రైతులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా రెడ్డిబాసా మాట్లాడుతూ ఘన జీవామతాన్ని పంట సాగులో వాడటం వలన భూమిలోపల ఎక్కువ సంఖ్యలో సూక్ష్మ జీవులు వద్ధి చెందుతాయని తద్వారా మొక్కకు కావలసిన పోషకాలు అందు తాయని రైతులకు వివరించారు. ప్రకతి వ్యవసాయం అంటే సాగు మానవుడికి ఆరోగ్యంతో పాటు రైతుకు ఎంతో లాభదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకతి వ్యవసాయం వ్యవసాయ సిబ్బంది పెద్దరెడ్డయ్య, భాస్కర్‌రెడ్డి , రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూడాలి

**– కార్యదర్శి గాయత్రి**

**కలికిరి, జూన్ 13, ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలం దరికీ అందేలా చూడాల్సి న బాధ్యత సచివాలయ సిబ్బందిపై ఉందని మర్రి కుంటపల్లె పంచాయతీ కార్యదర్శి గాయత్రి సచివాలయ సిబ్బందికి సూచించారు. మంగళవారం సచివాలయంలో సంక్షేమ పథకాల అమలుపై సచివాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలపై ప్రజ లకు అవగాహన కల్పించాలన్నారు. సమస్యలపై సచివాలయానికి వచ్చే ప్రజలతో అభిమానంగా వారిని పలకరించి వారి సమస్యలు పరిష్కరించే బాధ్యత మనందరిపై ఉందన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదని సచివాలయ సిబ్బంది ఖచ్చితంగా సమయ పాలన పాటించాలన్నారు. అనంతరం డంపింగ్ యార్డును కార్యదర్శి సందర్శించారు. ఎరువుల తయారీపై అంబాసిడర్లకు పలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో కార్యదర్శి జెనీఫా రాణి, ఫీల్డ్ అసిస్టెంట్ గిరిబాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యపై సీఎం జగన్ ఆశయ సాధన నెరవేర్చండి

**– డీవైఈవో కృష్ణప్ప**

**తంబళ్లపల్లె, జూన్ 13, ప్రభాతవార్త:**



ప్రతి విద్యార్థి చదువుకొని ఉన్నత స్థాయికి చేరాలనే ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఆశయాన్ని నెరవేర్చాలని డీవైఈవో కృష్ణప్ప ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం ఆయన కన్నెమడుగు, తంబళ్లపల్లె, మోడల్ స్కూళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా జగనన్న విద్యా కానుక పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జగనన్న గోరుముద్ద మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసి విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం వండాలని సూచించారు. ఈ ఏడాది పరీక్ష ఫలితాలపై ఆరా తీసి మోడల్ స్కూలు విద్యార్థుల ప్రతిభను కొనియాడుతూ ప్రతి పాఠశాల వంద శాతం ఫలితాలు రావడానికి అంకిత భావంతో ఉపాధ్యాయులు పని చేయాలని కోరారు. ఉపాధ్యాయులు సమన్వయంతో పని చేసి విద్యాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఆయన వెంట ఎంఈవో త్యాగరాజు, మోడల్ స్కూలు ప్రిన్సిపల్ హేమంత్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీమకు జరిగిన అన్యాయంపై రాయలసీమ శంఖారావం

**– రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ నేత కుంచెం వెంకట సుబ్బారెడ్డి**

**కడప కార్పొరేషన్, జూన్ 13, ప్రభాతవార్త:**



దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచిన రాయలసీమ మాత్రం ఎటువంటి అభివృద్ధికి నోచుకో లేదని రాయలసీమ రాష్ట్ర సమితి వ్యవ స్థాపక జాతీయ అధ్యక్షులు డా.కుంచెం వెంకట సుబ్బారెడ్డి అన్నారు. పాలకులు మారిపోతున్నా అధికారంలో ఏ పార్టీ ఉన్నా సీమకు ఒరిగిందేమీ లేద న్నారు. అభివృద్ధి కోసం రాయలసీమ రాష్ట్రం అనివార్యమని అభిప్రాయ పడ్డారు. అందుకే ప్రత్యేక రాయలసీమ సాధనకై పోరాడుతున్నామని స్పష్టం చేశారు. మంగళవారం కడప నగరంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ జులై 3వ తేదీ అనంతపురంలో రాయలసీమ శంఖారావం పూరిస్తున్నట్లు వెల్లడించారు. ఈ భారీ బహిరంగ సభకు రాయలసీమ జిల్లాల ప్రాంతాల వారు పెద్దఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. రాయలసీమ జిల్లాల మీదుగా నదులు ప్రవహిస్తున్న ప్పటికీ పంట పొలాలకు నీరు మాత్రం అందించడం లేదని మండిపడ్డారు. రాయలసీమ ప్రాంతంలో కరవు విలయతాండవం చేస్తుందని బాధను వ్యక్తం చేశారు. పంటలు పండక, పరిశ్రమలు లేక, పని, దొరకక జీవనోపాధి కోసమై, బతుకుదెరువు కోసమై ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి చేస్తానంటూ, ఒక్క అవకాశం ఇవ్వండి అంటూ అధికారంలోకి వచ్చిన సీఎం జగన్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని విమర్శించారు. కావునా సీఎంను మట్టికరిపించాలంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రత్యేక రాయలసీమ లేక కేంద్రపాలిత ప్రాంత ఏర్పాటు సాధనకై పోరాటం చేస్తామన్నారు.

# భూములు కోల్పోయిన రైతులతో ఆర్‌డిఓ సమావేశం

**మైదుకూరు జూన్ 13, ప్రభాతవార్త**



మైదుకూరు మండల పరిధిలోని గంజికుంట, వనిపెంట, ముదిరెడ్డిపల్లె గ్రామాలల్లో బెంగుళూరు టూ కడప టూ విజయవాడ వెళ్ళు రెండవ అడిషనల్ రోడ్డు విస్తరణలో భాగంగా 14.18 ఎకరాల భూ సేకరణ సంబంధించి నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని బద్వేల్ రెవిన్యూ డివిజన్ అధికారి వెంకటరమణ తెలిపారు. సదరు విషయమై భూమి కోల్పోయిన రైతులతో ఆర్డివో మంగళవారం మైదుకూరు మండల రెవిన్యూ కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరిగింది. భూమి కోల్పోయిన రైతులు భాధ పడవలసిన అవసరం లేదని వెంటనే నష్టపరిహారం చెల్లిస్తామని తెలిపారు. ఏవైనా సమ స్యలు ఉంటే స్థానిక మండల రెవెన్యూ అధికారికి గాని లేదా నా దృష్టికి గాని తీసుకువస్తే సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. సమావేశంలో మైదుకూరు ఎమ్మార్వో అనురాధ మూడు గ్రామాలనుండి రైతులు పాల్గొన్నారు.

# వ్యవసాయ విద్యుత్తుకు మోటార్లు బిగించడం రైతులకు శాపమే

**మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి**

**ప్రొద్దుటూరు జూన్ 13, ప్రభాతవార్త**



రాష్ట్రంలో వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లకు రాష్ట్ర ప్రభుత్వం మీటర్లు బిగించడం రైతులకు శాపంగా మారిందని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరద రాజుల రెడ్డి విమర్శించారు. మంగళవారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని విధంగా తన గొప్ప యోజనాలు ఆశించి రాష్ట్ర రైతుల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు మీటర్లు బిగించి జగన్ రైతులను దగా చేస్తున్నారని విమర్శించారు. ఈ మీటర్లకు సంబంధించి కడపకు చెందిన షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ వారికి కాంట్రాక్టు ఇవ్వడంలో ఆధ్వర్యంలో ఆయన ప్రశ్నించారు. దేశంలో ఏ కంపెనీ టెండర్ వేయకుండా అత్యధికంగా షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ సంస్థకు ఈ డబ్బును రైతుల దగ్గర వసూలు చేయాలన్న దురాశ ప్రభుత్వానికి ఉన్నట్లు తెలుస్తోందన్నారు రాష్ట్రంలో ఇప్పటికే చాలాసార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రభుత్వం సామాన్యుల నడ్డి విరుస్తోందని విమర్శించారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చక గత ప్రభుత్వంలో అభివృద్ధి పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడం దారుణమన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వం మారితే ప్రస్తుత ప్రభుత్వ పాలనలో చేసిన పనుల బిల్లులు కాంట్రాక్టర్లకు ఎలా చెల్లిస్తుందని ప్రశ్నించారు. 2021 పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తానని నమ్మబలికి కేంద్రం సహకరిస్తున్న ప్రాజెక్టు పూర్తి చేయకపోవడంపై ఆయన విమర్శలు గుర్తించారు. సమావేశంలో టిడిపి నాయకులు వద్దిబాలుడు ఘంటసాల వెంకటేశ్వర్లు నారాయణరెడ్డి పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ రౌద్రాల అంకాళమ్మ ఆలయంలో గంగజాతర ప్రత్యేక పూజలు

**పీలేరు, జూన్ 13 ప్రభాతవార్తః**



స్థానిక శ్రీశ్రీశ్రీ రౌద్రాల అంకాళమ్మ ఆలయంలో మంగళవారం గంగజాతర సందర్భంగా స్వామి కష్ణప్రసాద్, అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనం తరం భక్తులు పొంగళ్లు పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అమ్మ వారికి గంగాజలంతో అభిషేకాలు నిర్వహించారు. ఈ కార క్రమంలో అర్చకులు ఆలయ ఛైర్మన్ పాల్గొన్నారు.

# మల్లయ్యకొండకు రూ.5.43లక్షలు ఆదాయం

**– ఛైర్మన్ కె.ఆర్.మల్‌రెడ్డి**

**తంబళ్లపల్లె, జూన్ 13, ప్రభాతవార్త:**



మండల సమీపంలోని మల్లయ్య కొండలో వెలసిన శ్రీభ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయం భక్తుల ద్వారా రూ.5,43,158 ఆదాయం సమకూరినట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ కె.ఆర్.మల్‌రెడ్డి విలేకరులకు తెలిపారు. మంగళవారం ఛైర్మన్ ఆధ్వర్యంలో ఆలయ ఇన్‌స్పెక్టర్ రవికిరణ్‌కుమార్‌రెడ్డి, ఈవో రమణ, మెంబర్ ప్రభాకర్‌రెడ్డి, కొండకిట్ట పూజారి, ఈవ్వరప్ప, పంప్ ఆపరేటర్ ఈశ్వరప్పలు స్వామి వారి హుండీ ఆదా యాన్ని లెక్కించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ కె.ఆర్.మల్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి సారథ్యంలో కొండ చరిత్రలో నిలిచిపోయే అభివృద్ధి జరిగినట్లు చెప్పారు. భక్తులు సంఖ్య గణనీయంగా పెరగడంతో పాటు తగ్గట్లు మహాశివరాత్రి నుంచి నేటి వరకు రూ.5,43,158 ఆదాయం పెరిగినట్లు చెప్పారు. మల్లయ్యకొండ అభివృద్ధికి సహకరిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే ద్వారనాథ్‌రెడ్డి చిరస్మరణీయులని టెంపుల్ ఇన్‌స్పెక్టర్ రవికిరణ్ కుమార్‌రెడ్డి, ఈవో రమణలు ప్రశంసల జల్లు కురిపించారు. ఈ హుండీ లెక్కింపు కార్య క్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దేవాదాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

# తంబళ్లపల్లెను రాష్ట్రానికే ఆదర్శంగా నిలుపుదాం

**– ఏపీఎం గంగాదర్**

**తంబళ్లపల్లె, జూన్ 13, ప్రభాతవార్త:**



మహిళా సంఘాల అభివృద్ధిలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి సహకారంతో తంబళ్లపల్లె మండలాన్ని రాష్ట్రానికే ఆదర్శంగా నిలుపుదామని ఏపీఎం గంగాధర్ పిలుపునిచ్చారు. మంగళవారం ఐకేపీ కార్యాలయంలో ఎన్‌ఆర్‌ఎల్‌ఎం కార్యక్రమంపై మండల సమైక్య సభ్యులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో మహిళా సంఘాలు మరింత అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. భవిష్యత్తు విజన్ బిల్డింగ్ ద్వారా మహిళలే రాబోయే ఐదేళ్ల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఈ రూపకల్పనలో మహిళా సమైక్య సభ్యులు 20 రకాల అభివృద్ధి సూత్రాలను సూచించారు. ఇందులో ప్రధానంగా మహిళ లకు ఉపాధి, వ్యాపారాలపై శిక్షణ, తమ పిల్లలకు పూర్తి స్థాయిలో ఆధునిక పరిజ్ఞానంతో విద్య, మమిళలకు రక్షణ, మారుమూల గ్రామాల్లో మధ్య నిషేధం, మౌలిక సదుపాయాలు, మహిళా గ్రూపుల పటిష్టం ఇలా 20 కార్యక్రమాలను గుర్తించారు. ఈ విషయమై ఎన్‌ఆర్‌ఎల్‌ఎం కార్యక్రమంపై ఏపీఎం రాజన్న మహిళ సమైక్య సభ్యులకు మూడు రోజుల శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. శిక్షణ అనంతరం మహిళా సమైక్య సభ్యులు రూపొందించిన ప్రణాళికను ఉన్నతాధికారు లకు నివేదించడం జరుగుతుందన్నారు. శిక్షణ కార్యక్రమంలో ఎంఎస్ ప్రెసిడెంట్ కొటాల కుమారి, కమ్యూనిటిటీ కోఆర్డినేటర్లు, భవానీ శంకర్, రమణ, మండలంలోని మహిళా సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

# జగన్ అవినీతి సామ్రాజ్యం బీజేపీతోనే పతనం

**కడప వైద్యవిభాగం, జూన్ 13, ప్రభాతవార్త:**



కాగల కార్యం గంధర్వులే తీర్చుతారని జగన్‌మోహన్‌రెడ్డి అవినీతి సామ్రాజ్యం బీజేపీతోనే పతనం కాబోతోందని తెదేపా జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, నగర మైనార్టీ సెల్ అధ్యక్షులు ఇమ్రాన్ అన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో మంగళవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జగన్ మోహన్‌రెడ్డి ఇంత కాలం సీఎంగా బీజేపీ దయాదాక్షిణ్యాల మీద పరిపాలన చేశారని బీజేపీ అగ్ర నేతలు అమిత్‌షా, జేపీ నడ్డాలు కాళహస్తి, విశాఖపట్నం బహిరంగ సభల్లో నీ పాలన తీరు అవినీతి బాగోతాన్ని ఎండగడుతూ గత 4 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం ద్వారా రూ.10లక్షల కోట్లు రాష్ట్ర సంక్షేమానికి ఇచ్చామని లెక్కలు లేవని అంటూ దేశంలోనే రైతు ఆత్మహత్యలు ఏపీలో 3వ స్థానంలో ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం పేదలకు 5 కేజీలు ఉచిత బియ్యం పంపిణీలో నీబొమ్మ వేసుకున్నావని రైతులకు రూ.6వేలు ఆర్థిక సాయం విశాఖ నగర భూముల కబ్జాలు బయ్యారం గనుల అవినీతి, ఇసుక దందాలు, మద్యపానం, ఎర్రచందనం మొదలు వాటి అక్రమ సంపాదనల ద్వారా లక్షల కోట్లన్కు అధిపతి అయ్యి దేశంలో అవినీతి ఏకైక సీఎంగా జగన్ నిలిచారని అమిత్‌షా, నడ్డాలు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారన్నారు. సీఎం పదవిని కాపాడుకునేందుకు అవినీతి అక్రమ కేసులకు భయపడి రాష్ట్ర ప్రజలను కేంద్ర ప్రభుత్వానికి తాకట్టు పెట్టారని ఏనాడు కూడా రాష్ట్ర సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని విభజన చట్టంలోని హామీలు రైల్వే జోన్, స్టీల్ ప్లాంట్, పోలవరం ప్రాజెక్టు నిర్మానం, అమరావతి రాజధాని తదితర అంశాలపై ప్రధాని మోదీ, అమిత్‌షాల దగ్గర ధైర్యంగా మాట్లాడిన సందర్భం లేదని విమర్శించారు. ఆర్థిక సంస్కరణలు అమలు పరచడంలో పరిపాలన దక్షత గల మేధావిగా భారతదేశంలో గొప్ప నాయకుడుగా చంద్రబాబునాయుడు కీర్తి గడించారని ఆయనను బీజేపీ స్వర్గీయ ప్రధాని ఎల్‌కే అధ్వానీలు ప్రశంసించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నగర మైనార్టీ అధ్యక్షులు షేక్ ఇమ్రాన్, రియాజ్ పాల్గొన్నారు.

# సి.కె.దిన్నె ఏపీఎస్‌పీడీసీఎల్ ఉద్యోగులపై ఫిర్యాదు

**కడప వైద్యవిభాగం, జూన్ 13, ప్రభాతవార్త:**



సి.కె.దిన్నె మండలం, ఆజాద్ నగర్ లైన్‌మెన్ శ్రీనివాసులు అతని సహాయకుడు కల్యాణ్ అవినీతిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి ఎస్.ఎ.సత్తార్, తెదేపా సి.కె.దిన్నె మండల నాయకులు అదవి వెంకట సుబ్బయ్య, కాంగ్రెస్ నాయకులు డీసీసీ ప్రధాన కార్యదర్శి కదిరి ప్రసాద్, తప్పెట ఓబులేసులు మరియు ఆజాద్ నగర్ ప్రజలు, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్ఈ మెమో రాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరెంటుకు సంబంధించిన సమస్యలు ఏవైనా ప్రతి చిన్న విషయానికి లైన్‌మెన్ శ్రీనివాసులు, కల్యాణ్ డబ్బు కోసం ప్రజల్ని తీవ్రంగా ఇబ్బంది పెడుతూ పీడిస్తున్నారని కరెంటు కొత్త మీటర్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారందరి వద్ద రూ.10 వేలు డిమాండ్ చేశారని, అదవి వెంకట సుబ్బయ్య కొత్త మీటర్ల కోసం దరఖాస్తు చేసుకుంటే రూ.25వేలు డిమాండ్ చేసి తీసుకున్నారని పోతురాజు నరసమ్మ అనే వృద్ధురాలి వద్ద నీకు కరెంటు బిల్లు ఎక్కువగా వచ్చింది. మేము సర్దుబాటు చేస్తామని లేకుంటే నీకు వృద్ధాప్య పెన్షన్ పోతుందని బెదిరించి రూ.5వేలు లంచంగా తీసుకున్నారు. కల్యాణ్ లైన్‌మెన్‌ను నేను ఎస్సీ కులస్తుడని మీరు నన్ను ఏమీ పీకలేరని ఎక్కువ మాట్లాడితే మీపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతానని బెదిరిస్తాడన్నారు. ప్రతి విద్యుత్తుకు సంబంధించిన సమస్యకు మాపై పీడించి బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్న వీరు ఇరువురిపై చట్టపరమైన చర్యలు తీసుకొని సర్వీసు నుంచి తొలగించాలని ఆజాద్‌నగర్ ప్రజలు ఎస్ఈని కోరుతూ అర్జీ ఇవ్వడం జరిగింది. అందుకు ఎస్ఈ స్పందిస్తూ ఈ విషయమై విచారణ చేయిస్తామని అందుకు గ్రామ ప్రజలు కూడా సహకరించాలని తప్పనిసరిగా లైన్‌మెన్ శ్రీనివాసులు, అలాగే కల్యాణ్‌లపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# జగన్ పాలనలో అన్ని విధాలుగా అభివృద్ధి..

**కడప కార్పొరేషన్, జూన్ 13, ప్రభాతవార్త:**



వైసీపీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందు తోందని 9వ డివిజన్ వైకాపా ఇన్‌ఛార్జి ఏఎం కిరణ్ పేర్కొన్నారు. నగరపాలక సంస్థ వైకాపా పాలకవర్గం కడపను సుందర నగరంగా తీర్చిదిద్దుతోందని కొనియాడారు. 9వ డివిజన్‌లో జనరల్ ఫండ్ నిధులతో కల్వర్టు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. డివిజన్ అభివృద్ధికి పాటుపడుతున్నట్లు చెప్పారు. ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి అంజాద్ బాషా, కడప నగర మేయర్ కె.సురేష్‌బాబు కడపను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్లు కీర్తించారు.

# ముదురు మామిడిలో కొమ్మ కత్తిరింపులు చేపట్టాలి

**– ఉద్యానశాఖాధికారిణి టి.నాగమణి**

**లక్కిరెడ్డిపల్లె, జూన్ 13, ప్రభాతవార్త:**



ముదురు మామిడి తోటల్లో గాలి, వెలుతురు పడేటట్లు కొమ్మలు కత్తిరింపులు చేపడితే వచ్చే ఏడాదికి రైతులు మంచి నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చునని లక్కిరెడ్డిపల్లె ఉద్యానశాఖాధికారిణి టి.నాగమణి పేర్కొన్నారు. మండలంలోని కోనంపేట, బి.ఎర్రగుడి, దప్పేపల్లి గ్రామాల రైతులకు మామిడి పంటలో కాయల కోత తరువాత ఆచరించాల్సి న సస్యరక్షణ సమగ్ర యాజమాన్య పద్ధతులపై మంగళవారం రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మామిడిలో కాయలు కోసినప్పటి నుంచి తగు జాగ్రత్తలను పాటించినట్లయితే నాణ్యతతో కూడిన మంచి దిగుబడులు సాధించవచ్చని సూచించారు. కాయలు కోసిన తరువాత 15-20 రోజులు చెట్లకు విశ్రాంతి నిచ్చిన తరువాత కొమ్మ కత్తిరింపులు చేపట్టాలని సూచించారు. గుబురుగా పెరి గిన చెట్లలో సూర్యరశ్మి, గాలి లోపలికి ప్రసరించేలా తలపైన కొమ్మలను తూర్పు, పడమర దిక్కులలో మాత్రమే కత్తిరించి కొమ్మలకు ఉన్న ఎండుపుల్ల, చీడపీడలు ఆశించిన కొమ్మలు, తొడిమ కొమ్మలను కత్తిరించి తొలగించాలన్నారు. కత్తిరింపులు చేసిన వెంటనే కోసిన కొమ్మ భాగానికి చెట్లు పూర్తిగా తడిసేలా 3 గ్రాములు కాపర్ ఆక్సిక్లోరైడ్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని వివరించారు. తొలకరి వర్షాలు పడగానే వాలుకు అడ్డంగా దుక్కులు దున్నాలన్నారు. దున్నకాలు చేపట్టడం ద్వారా వర్షపు నీరు భూమిలోకి ఇంకి తేమ శాతం పెంచ డం జరుగుతుందనీ కలుపుని నివారించుకోవచ్చన్నారు. 10 సంవత్సరాలు పైబడిన చెట్లకు వర్షాధారం తోటల్లో ప్రతి చెట్లకు 2 కిలోల యూరియా, 5 కిలోల సూపర్ పాస్పేట్ మరియు 1.5 కిలోల మ్యూరెట్ ఆఫ్ పొటాష్ వేయాలన్నారు. నీటి వసతి కలిగిన తోటల్లో 1 కిలో యూరియా, 5 కిలోల సూపర్ పాస్పేట్‌తో పాటు 750 గ్రాముల మ్యూరెట్ ఆఫ్ పొటాష్ వేసుకోవచ్చన్నారు. పిందెలు గోలీ సైజులో ఉన్నప్పుడు మిగతా 1కిలో యూరియా 750 గ్రాముల మ్యూరెట్ ఆఫ్ పొటాష్ వేయాలని సూచించారు. జులై, ఆగస్టులో వచ్చి రొట్టే పైర్లయిన జనుము, జీలుగ, పెసర, అలసంద, ఉలసలు, పిల్లిపిసర లాంటి పంటలు వేసి పూత దశలో కలియదున్నాలని తెలిపారు. జింక్, బోరాన్ ధాతువుల లోపాలను నివారించడానికి 5 గ్రాముల జింక్ సల్ఫేట్, 2 గ్రాముల బోరాన్ లీటరు నీటికి లేదా ఫార్ములా-4 పొడిని లీటరు నీటికి 5గ్రాముల చొప్పున కలిపి 15 రోజుల వ్యవధిలో 2-3 సార్లు పిచికారి చేయాలని వివరించారు. కార్యక్రమంలో రైతు భరోసా కేంద్ర సిబ్బంది హరిత, హసీనా, అనూష, ఎంఐఏవో వెంగయ్య, రైతులు పాల్గొన్నారు.

# జగనన్న విద్యా కానుక పంపిణీ

**కలికిరి, జూన్ 13, ప్రభాతవార్త:**



కలికిరి మండలం చదివేవాళ్లపల్లి ఇంద్రమ్మ కాలనీ జడ్పీహెచ్ఎస్‌లో ప్రభుత్వ ఆదేశాల మేరకు జగనన్న విద్యా కానుక పంపిణీలో భాగంగా మంగళవారం విద్యార్థులకు బ్యాగు, పుస్తకాలు, బెల్టు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు అందజేశారు. వార్డు మెంబర్ ఖాదర్‌బాషా మాట్లాడుతూ విద్యార్థులకు అమ్మఒడి, జగనన్న విద్యా దీవెన, జగనన్న విదేశీ విద్యదీవెన అందజేయడం జరుగు తోందని నాడు-నేడు పనులు ఏ ప్రభుత్వంలో కూడా జరగలేదన్నారు. కావునా తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాల్సిందిగా కోరుతున్నానన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బి.సంపత్‌కుమార్, ప్రకాష్, ముబా రక్, అరుంధతీ, ఉష, సబితా వైసీపీ వార్డు వమెంబర్ ఖాదర్ బాషా, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మూడేళ్లు నిండిన పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించండి

**లక్కిరెడ్డిపల్లె, జూన్ 13, ప్రభాతవార్త:**



3 సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని సీడీపీవో పద్మావతి పేర్కొన్నారు. మంగళవారం కోరంపేట పర్వతరెడ్డిగారి పల్లి అంగన్‌వాడీ కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చిన పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం చేయించారు. పిల్లల తల్లిదండ్రులు అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలన్నారు. ప్రభుత్వం అందించిన పీస్‌ఫుల్ కిట్లను పిల్లలకు అందించారు. పుస్తకాలతో ప్రదర్శనలు చేయించారు. అంగన్‌వాడీ కేంద్రాలలో చదివిన 5 సంవత్సరాలు పూర్తి చేసిన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందించి ప్రాథమిక పాఠశాలలో 1వ తరగతిలో చేర్పించారు. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ 3 సంవత్సరాలు నిండిన పిల్లలను తప్పకుండా అంగన్‌వాడీ కేంద్రాలలో పేరు నమోదు చేసుకోవాలన్నారు. బాలింతలు, గర్భవతులు బాలామృతం పాలు, గుడ్లు, ఆకుకూరలు తప్ప కుండా అందించాలన్నారు. ప్రతి నెలా పిల్లవాడి బరువు పరిశీలించి పిల్లవాడు ఎదుగుదలకు మంచి ఆహారాన్ని అందించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు దాదాబీ, అరుణకుమారి, అరుణాదేవి, హైమావతి, అంగన్ వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

# ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం..

**కడప ఎడ్యుకేషన్, జూన్ 13, ప్రభాతవార్త:**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో డీడీయూజీకేవై పథకం ద్వారా సీడప్ సౌజన్యంతో జిల్లాలోని గ్రామీణ నిరుద్యోగ యువతకు 4 నెలల కాల వ్యవధిలో ఉచితంగా కంప్యూటర్ హార్డ్‌వేర్, ఎమర్జెన్సీ, మెడికల్ టెక్నీషియన్ కోర్సులలో శిక్షణ ఇస్తున్నట్లు నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ సంస్థ రీజనల్ కోఆర్డినేటర్ సుబ్బరామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణతో పాటు అదనంగా బేసిక్ కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్, సాఫ్ట్ స్కిల్ నేర్పించ బడుతుందని శిక్షణ సమయంలో ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పించబడును. అనంతరం కేంద్ర ప్రభుత్వంతో గుర్తించబడిన సర్టిఫికెట్‌ను ఇవ్వడం జరుగుతుంది. అర్హతను బట్టి ఉద్యోగావాశాలు కల్పించం జరుగుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 7013665112, 9059160549 నంబర్లు సంప్రదించాలని కోరారు.

# 16న బీసీ సామాజిక చైతన్య సభ

**కడప కార్పొరేషన్, జూన్ 13, ప్రభాతవార్త:**

ఈనెల 16వ తేదీ కర్నూలు జిల్లాలోని ఆదోని పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా బీసీ సామాజిక చైతన్య సభ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు ప్రభు కుమార్, రాష్ట్ర ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ పద్మావతి భాయ్‌లు పేర్కొన్నారు. బీసీ సామాజిక చైతన్య సభకు ప్రజలు, ఓబీసీ ఏతలు, బీసీ సంఘాలు, బీసీ నేతలు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. మంగళవారం కడప బీజేపీ కార్యాలయంలో విలేకరులతో వారు మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోందని కొనియాడారు. ప్రధాని మోదీ దేశాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నట్లు కీర్తించారు. రాష్ట్రంలో మాత్రం వైసీపీ ప్రభుత్వం బీసీ వ్యతిరేక విధానాలు అనుసరిస్తోందని విమర్శించారు. పెద్దఎత్తున ఈ సభకు తరలి రావాలని బీసీ నాయకులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఓబీసీ స్టేట్ ఎగ్జిక్యూటీవ్ మెంబర్ దస్తగిరి, జిల్లా జనరల్ సెక్రటరీ మంజుల రామకృష్ణ, దొమ్మర శ్రీనివాసులు, చంద్రమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఒడ్డిపల్లెలో ఘనంగా గంగజాతర

**మదనపల్లె, జూన్ 13 ప్రభాతవార్త :**



పట్టణంలోని 12వ వార్డు ఒడ్డిపల్లెలో మంగళవారం గంగజాతర ఘనంగా జరిగింది. మున్సిపల్ వైస్ ఛైర్మెన్, పుంగనూరు నియోజకవర్గ పరిశీలకులు జింకా వెంకటాచలపతి ఆధ్వర్యంలో ఆ ప్రాంత వాసులు గంగజాతరను ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి దీలుబోణాలు పట్టి మొక్కులు తీర్చుకొన్నారు. మేళతాళాలతో అమ్మవారిని ఊరేగించి, భజనలు చేశారు. ప్రతి ఏటా జరిగే గంగజాతరను ఈ ఏడాది కూడా వైభవంగా నిర్వహించారు. వందలాది మంది భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొన్నారు. మున్సిపాలిటి పరిధిలో జరిగే ఈ గంగజాతరకు పలువురు ప్రముఖులు కూడా పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# హనుమంత వాహనంపైన ఊరేగిన శ్రీనివాసుడు



**బద్వేలు అర్బన్, జూన్ 13 ప్రభాతవార్త :**

పట్టణంలోని సిద్దవటం రోడ్‌లో వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి, అభయాంజనేయ స్వామి దేవస్థానం అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం టిటిడి వేద పండితులు మనోహరాచార్యులు, ఎ.నరసింహాచార్యులు బృంధం, హరికృష్ణాచార్యులు, దినేష్ కృష్ణ, వెంకటేశాచార్యులు, పవన్ కుమార్ చార్యుల వేద మంత్రాలతో స్వామివారికి వివిధ రకాల ప్రత్యేక పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించడం జరిగింది. చతుస్థానార్చన, లక్ష్మీనారాయణ హోమం, వేద స్వస్తి, తీర్థ ప్రసాద వినియోగం, అనంతరం హనుమంత వాహనంపైన శ్రీవారు పుర వీధులలో భక్తులకు దర్శనమిచ్చారు. పురవీధులలో పలువురు భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామివారికి మంచినీరు వార పోసి, కాయా కర్పూరం సమర్పించుకొని తమ భక్తిని చాటుకున్నారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలలో భాగంగా పలువురు భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ నిర్వాహకులు వి.వి.రమణ, కమిటీ అధ్యక్షులు నిమ్మకాయల గురివిరెడ్డి, కమిటీ సెక్రటరి గొడిసిపాటి అంకయ్య, తాతనబోయిన వెంకట సుబ్బయ్య, కంచర్ల గంగిరెడ్డి, మాడపూరు వెంకట రమణ, సిరిగిరి నారాయణ, నాగూరు సిద్దయ్య, చీదెళ్ళ వెంకట రమణయ్య, కటారు పీరయ్యతో పాటు తుంగా శేషయ్యతో పాటు పలువురు కమిటీ సభ్యులు భక్తులకు ప్రత్యేక తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్తారు జగదీష్, అడ్వకేట్ సాయి చరణ్, ముచ్చర్ల ప్రవీణ్, అనిత్, పబ్బతి సాయి సుమంత్, చీదెళ్ళ సాయి, బండారు సురేష్ బాబు, పత్తి హరీష్, సర్వేయర్ పెంచలయ్య, సాయి, హరీష్, ధనలక్ష్మీ, రుక్మిణితో పాటు పలువురు కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి క్రీడల్లో గోల్డ్ మెడల్ సాధించిన అట్లూరు విద్యార్థులు

**అట్లూరు, జూన్ 13 ప్రభాతవార్త :**



ఈ నెల 6, 7, 8 తేదీలలో అనంతపురం జిల్లా ఆర్డిటి క్రీడా మైదానం నందు జరిగిన అండర్ 13 సాఫ్ట్‌బాల్ మినీ సబ్ జూనియర్ నేషనల్ ఛాంపియన్‌లో ఆంధ్రప్రదేశ్ జట్టులో అట్లూరు కేజీబీవి పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి కొండూరు బీసి కాలనీకి చెందిన బత్తిన దీపిక ఆంధ్రప్రదేశ్ జట్టును విజేతగా నిలబెట్టడం జరిగింది. వీరిని సాఫ్ట్ బాల్ అసోషియేషన్ ఆఫ్ ఇండియా జాయింట్ సెక్రటరీ సి.వెంకటేశులు మరియు ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ బాల్ అసోషియేషన్ సెక్రటరీ సి.నాగేంద్ర, కడప జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సిఈవో ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ జేసునాథరెడ్డి, అట్లూరు కేజీబీపి ప్రిన్సిపాల్ ఫణిశ్రీ, పిఈటి ప్రమీల, కడప జిల్లా ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ క్రీడాకారులను అభినందించారు.

## రెండు ఎర్రచందనం దుంగలు స్వాదీనం

ఒకరు ఆరెస్టు : సిఐ పురుషోత్తంరాజు

**ఒంటిమిట్ట, జూన్13, ప్రభాతవార్త:**



మండలంలోని నరవకాట్‌పల్లి సమీపంలో ఎర్ర చందనం దుంగలను అక్రమ రవాణా చేస్తుండగా రెండు ఎర్రచందనం దుంగలు, ఒకరిని ఆరెస్టు చేసినట్లు సిఐ పురుషోత్తంరాజు తెలిపారు. మంగళవారం సాయంత్రం స్దానిక పోలీసుస్టేషన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా సిఐ పురుషోత్తంరాజు మట్లాడుతూజిల్లా పోలీసు ఆదికారి ఆదేశాల మేరకు డియస్‌పి ఉత్తర్వుల మేరకు ముందుగా అందిన సమాచారం మేరకు నరవకాట్‌పల్లి కి 6 కిలోమీటర్ల దూరంలోవున్న ఎల్లా పుల్లలబావి వద్ద అక్రమంగా రవాణా చేస్తున్న దుంగలను స్వాదీనం చేసుకున్నమన్నారు. స్మగ్లర్‌లు తమసిబ్బందిపై రాళ్ళ వేశారని, తిరగబడారని తెలిపారు. 5మందిలో నాలుగురు పరారయ్యారని, ఒకరిని ఆరెస్టు చేసినట్లు తెలిపారు.మండలంలోని నరవకాట్‌పల్లి బోయపల్లికు చెందిన మీనుగ సుబ్రమణ్యంను ఆరెస్టు చేశామన్నారు.పరారైన నలుగురికోసం గాలిస్తున్నట్లు తెలిపారు.ఎర్రచందనం అక్రమ రవాణ చేస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఎర్రచందనం పట్టుకున్న యస్ఐని, సిబ్బందిని యస్‌పి, డియస్‌పిలు అభినందించారన్నారు. ఈ కార్యక్రమంలో యస్ఐ మదుసూదన్‌రావు, సిబ్బంది సునీల్ తదితరులు పాల్గోన్నారు.

## ప్రకృతి వ్యవసాయంలో విశేష కృషికి రైతు పురస్కారం

**రామాపురం, జూన్ 13, ప్రభాతవార్త:**



ప్రకృతి వ్యవసాయ రంగంలో సమగ్ర యాజమాన్య విధానాలను అనుసరించి అధిక ఉత్పత్తులు సాధించిన ప్రగతి శీల రైతులు, పరిశోధనలు చేసి రైతులు పంటలు పండించేలా కృషి చేసిన అధ్యాపకులు, శాస్త్ర వేత్తలను ఘనంగా సన్మానించి పురస్కారాలను అందజేశారు. గుంటూరుకు సమీపంలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన ఆడిటోరియంలో జరిగిన ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవస్థాపక దినోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరైన పీపీఎస్ఆర్ఎ చైర్మన్ డాక్టర్ త్రిలోచన్ మొహాపాత్ర, ఆంగ్రూ ఉపకులపతి డాక్టర్ ఎ. విష్ణువర్ధన్ రెడ్డి, గుంటూరు జిల్లా కలెక్టరు ఎం. వేణుగోపాల్రెడ్డి బంగారు పతకాలు, జ్ఞాపికలు అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామాపురం మండలం బీ. రాచపల్లెకు చెందిన రైతు మోపూరి ధర్మారెడ్డి కుమారుడు మోపూరి శ్రీనాథ్‌రెడ్డికి ప్రకృతి వ్యవసాయ రైతు పురష్కారం దక్కడంతో కేవీకే సమన్వయకర్త వీరయ్య, ఏరు వాక కేంద్రం సమన్వయకర్త మురళీకృష్ణ, ఊటుకూరు వ్యవ సాయ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త శ్రీనివాసాచారితో పాటు పలువురు శాస్త్రవేత్తలు శ్రీనాథ్ రెడ్డి కి అభినందలు తెలిపారు. హా జరైన పి పి వి ఎఫ్ ఆర్ ఐ చైర్మన్ డాక్టర్ త్రిలోచన్ మహాపాత్ర , ఆంగ్రు ఉపకులపతి డాక్టర్ ఏ విష్ణువర్ధన్ రెడ్డి, గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, మత్తు ఇతర ప్రధాన శాస్త్రజ్ఞుల చేతుల మీదుగా జ్ఞాపికలు ఇస్తూ మోపూరు శ్రీనాథ్ రెడ్డిని పురస్కారంతో మరియు 25వేల రూపాయల చెక్కుతో వీరికి సన్మానం చేశారు. అన్నమయ్య జిల్లా ఏర్పడిన తర్వాత అన్నమయ్య జిల్లాకు అందులో రామాపురం మండలానికి జాతీయ రాష్ట్రస్థాయి పురస్కారం రావడం గర్వించదగ్గ విషయం శ్రీనాథ్ రెడ్డి గత ఏడు సంవత్సరాలుగా ప్రకృతి వ్యవసాయాన్ని కేవలం 50 సెంట్లలో మొదలుపెట్టి ప్రస్తుతం పలు రకాల నూతన వ్యవసాయ విధానాలను ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో చేస్తూ మండలంలోని రైతులకు ఆదర్శంగా నిలిచారు. అంతేకాకుండా ఇతర రాష్ట్రాల యువతకు కూడా ఆన్లైన్ ముఖాంతరం వారికి ఉచితంగా ప్రకృతి వ్యవసాయ పాటలను నేర్పుతూ , అవసరమైతే వారు క్షేత్ర సందర్శనకు వెళ్లి మరి ప్రకృతి వ్యవసాయాన్ని చేస్తున్నారు, వారి వ్యవసాయ విధానాలను, వ్యవసాయంలో వీరి ప్రగతిని గుర్తించి మన ఉమ్మడి జిల్లా కె.వి.కె శాస్త్రజ్ఞులు వీరయ్య గారు వీరికి ఉత్తమ రాష్ట్రస్థాయి అవార్డుకు అందుకే కావడం ఎంత ఆనందంగా ఉందని పలువురు ప్రశంసించారు ప్రతి రైతు కూడా రసాయనాలు లేని కషాయాలతో కూడిన వ్యవసాయం చేసి అధిక దిగుబడిన సాధించి రైతే రాజు అనిపించుకోవాలని సలహా ఇచ్చారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వద్దు

– ఇన్‌ఛార్జ్ డిఎంహెచ్‌వో ఉపశ్రీ

**గాలివీడు, జూన్ 13ప్రభాతవార్త:**



విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని అన్నమయ్య జిల్లా ఇన్‌ఛార్జ్ డిఎంహెచ్‌వో డాక్టర్ ఉపశ్రీ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని నూలివీడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అనంతరం రికార్డులను పరిశీలించి విధుల పట్ల వ్యవహరించాల్సిన తీరుతెన్నులపై పలు సూచనలు చేశారు. పిఎంఎస్ఎ, ఐడిసిఎఫ్ తదితర పథకాల అమలు గురించి డా. రిజ్వాన్‌ను అడిగి తెలుసుకున్నారు. విధుల పట్ల లక్ష్యాలను చేరుకొని సిబ్బందికి తాఖీదులు ఇచ్చి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అనంతరం గుండ్లచెరువు సచివాలయం సందర్శించి ఐడిసిఎఫ్ ప్రోగ్రాం, ఆర్సీ హెచ్, హెల్త్ ఐడిఎస్ మీద సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రిజ్వాన్, సూపర్వైజర్ నారాయణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి మరో ప్రాణాన్ని కాపాడండి

**రాయచోటి, జూన్ 13ప్రభాతవార్త:**



జూన్ 14వ తేదీ ప్రపంచ రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు అన్నమయ్య వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో రాయచోటి బస్టాండ్ రోడ్‌లోని డైట్ పాఠశాల ఆవరణంలో రక్తదానం శిబిరం ఏర్పాటు చేశామని అన్నమయ్య జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ శైలజ, రాయచోటి డిప్యూటి డిఎంహెచ్‌వో డాక్టర్ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే సిబ్బంది 5 మంది లేదా కనీసం ముగ్గురు రక్తదానం చేయుటకు వైద్యాధికారులు ప్రోత్సహించాలని కోరారు. రక్తదానం చేయదలుచుకున్న వారు ఉదయం 9 గంటలకు శిబిరం వద్దకు హాజరై పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. రక్తదానం చేసిన వారికి ప్రశంసా పత్రాలు అందజేస్తారని వారు తెలిపారు.

## జగనన్న విద్యా కానుక పంపిణీ

**రామాపురం, జూన్ 13ప్రభాతవార్త:**



జగనన్న విద్యా కానుక విద్యార్థులకు ఒక వరం లాంటిదని కొండావాండ్లపల్లె ప్రధానోపాధ్యాయులు సుధారాణి అన్నారు. మండలంలోని కొండావాండ్లపల్లె ఉన్నత పాఠశాలలో జగనన్న విద్యా కానుకను విద్యార్థులకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ఖర్చు చేసి విద్యార్థుల భవిష్యత్‌ను తీర్థిదిద్దే ఉద్దేశ్యంతో ఏ ప్రభుత్వం చేయలేని విధంగా విద్యారంగానికి అధిక మొత్తంలో ఖర్చుపెట్టి అన్ని మౌలిక సదుపాయాలతో కూడిన విద్యను అందించే దిశగా ప్రభుత్వం తీసుకువెళ్తుందని దీనిని ప్రతి విద్యార్థి సద్వినియోగపరుచుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించి అటు తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు సమాజానికి మంచిపేరు తీసుకుని వచ్చి తన బంగారు భవిష్యత్‌కు బాటలు వేయాలని ఆమె విద్యార్థుల ఉద్దేశించి అన్నారు. తదనంతరం విద్యార్థులకు విద్యా కానుక కిట్లను పాఠశాల ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి భానుమతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చెత్త నుంచి సంపదను తయారీ చేయవచ్చు



**వాల్మీకిపురం, జూన్ 13 ప్రభాతవార్త:**

పంచాయతీలలో వెలువడే చెత్తను సంపద కేంద్రాలకు తరలించడం ద్వారా వచ్చే ఆదాయం ఆయా పంచాయతీల అభివద్ధికి దోహదపడుతుందని అన్నమయ్య జిల్లా డీపీఓ ధనలక్ష్మీ అన్నారు. మంగళవారం మండలంలోని విఠలం పంచాయతీ పరిధిలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను ఆమె పరిశీలించారు. అక్కడ చెత్త నుంచి సంపదను తయారుచేసే విధానంపై సంతప్తి వ్యక్తం చేశారు. అనంతరం డీపీఓ మాట్లాడుతూ పంచాయతీలలో వెలువడే చెత్తను సంపద కేంద్రాలకు తరలించడం ద్వారా ఆయా పంచాయతీల పరిధి పరిశుభ్రంగా తయారవుతుందన్నారు. చెత్తను తరలించడం ద్వారా సంపదను సష్టించవచ్చుని తద్వారా పంచాయతీలను అభివద్ధి చేసుకునేందుకు వెలుసుబాటు ఉంటుందన్నారు. కార్యక్రమంలో సీడీపీఓ భారతి, సర్పంచి శ్వేత, సూపర్‌వైజర్లు, రోహిని, అరుంధతి, పంచాయతీ కార్యదర్శులు బయారెడ్డి, రజిత పాల్గొన్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే



**పెండ్లిమర్రి, జూన్ 13, ప్రభాతవార్త:**

పెండ్లిమర్రి మండలం వెల్లటూరు గ్రామ సచివాలయ పరిధిలోని వెల్లటూరు గ్రామంలో 2వ రోజు గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి ఆయన తనయుడు నరేన్ రామాంజులరెడ్డితో కలిసి పాల్గొన్నారు. వెల్లటూరు గ్రామానికి చేరుకున్న వారిని నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఆయన తనయుడు గడప గడపకు వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవరత్నాలు సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పలువురు సమస్యల గురించి తెలపడంతో ఎమ్మెల్యే అధికారులను ఆదేశించి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మాచునూరు చంద్రారెడ్డి, తహసీల్దార్ ఉదయ్ భాస్కర్‌రాజు, గ్రామ సచివాలయ సిబ్బంది, మండల అధికారులు, వైసీపీ నాయకులు రామ్మోహన్‌రెడ్డి, హుసేన్, విశ్వనాథ్‌రెడ్డి, లక్ష్మీరెడ్డి పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు కండి

**బద్వేలు రూరల్, జూన్ 13 ప్రభాతవార్త :**

ప్రభుత్వ ఆసుపత్రిలో వరల్డ్ బ్లడ్ డొనేషన్ డే సందర్భంగా నేడు బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు డిప్యూటీ డిఎంహెచ్‌వో డా॥ చంద్రహాస రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బద్వేలు ప్రభుత్వ ఆసుపత్రిలో జరగబోవు వరల్డ్ బ్లడ్ డొనేషన్ డే కార్యక్రమంలో యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని కోరారు. రక్తదానం చేయడంలో ఎటువంటి అపోహలు పడాల్సిన అవసరం లేదని, రక్తదానం చేయడం వలన ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారిని రక్షించి ప్రాణదాతలు కావాలని యువతకు వారు పిలుపునిచ్చారు.

# బ్రిడ్జి పనుల్లో నాణ్యత పాటించాలి

ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

**రైల్వేకోడూరు రూరల్, జూన్ 13 ప్రభాతవార్త**

రైల్వేకోడూరు మండలంలోని ఆంజనేయస్వామి గుడి రెడ్డివారిపల్లెకు వెళ్లే బ్రిడ్జి పనులను అత్యంత నాణ్యతగా పనులను చేపట్టాలని రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బ్రిడ్జి పనులను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ వర్షాకాల ప్రభావంతో గుంజన ఏటి నుండి వరద ఉధృతి విపరీతంగా వస్తుందని వాటిని తట్టుకునేవిధంగా కాంట్రాక్టర్‌లు బ్రిడ్జిని ప్రతిష్టాత్మకంగా నిర్మించాలని ఆయన అన్నారు. తన సొంత స్వగ్రామమైన రెడ్డివారిపల్లె బ్రిడ్జిని ప్రతిష్టాత్మకంగా నిర్మించి తీరాలని ఆయన తెలియజేశారు. నాణ్యతలో రాజీలేకుండా నిర్మాణాన్ని పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. ముఖ్యంగా కోట్లాది రూపాయలు వెచ్చించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా వరద ప్రభావిత ప్రాంతాలకు నిధులు వెచ్చించి ఎన్నో నిర్మాణాలను చేపడుతున్నారని అన్నారు. అదేవిధంగా రైల్వేకోడూరు నియోజకవర్గంలో రెడ్డివారిపల్లె బ్రిడ్జిని కూడా ప్రతిష్టాత్మకంగా నిర్మించాలనే ఉద్దేశ్యంతో సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి, కాంట్రాక్టర్ పాములపాటి ప్రసాద్‌నాయుడు, రెడ్డివారిపల్లె గ్రామానికి శ్రీకారం శివయ్య, శ్రీకారం మస్తాన్, శ్రీకారం హరినాధ్‌తో పాటు వైసిపికి చెందిన మల్లు క్రిష్ణారెడ్డి, రాజారెడ్డి, రమణారెడ్డి, సిద్దయ్య, రమేష్, నాగేంద్ర, వైసిపికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

## నందలూరు హైస్కూల్లో విద్యా కానుక పంపిణీ

**నందలూరు, జూన్ 13 ప్రభాతవార్త**



స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందలూరులో మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.శ్రీనివాసులు ఆధ్వర్యంలో జగనన్న విద్యాకానుక కిట్‌లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా నందలూరు ఉపసర్పంచ్ ఇబ్బు, స్థానిక నాయకులు మోడపోతుల రాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చారని నాడు నేడు కార్యక్రమం ద్వారా స్కూళ్లకు వసతులు కల్పించారని, అమ్మఒడి, వసతిదీవెన, విద్యాదీవెన, జగనన్న గోరుముద్ద ఇలాంటి అనేక రకాలైన సంక్షేమ పథకాలు విద్యార్థులకు అందిస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని ఉన్నత పదవులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రౌఫ్‌బాషా, ఎస్ఎస్‌కె రెడ్డి, కొండమూర్తి, వరప్రసాద్, కృష్ణయ్య, స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ పాదయాత్రలో కలిసి నడిచిన ఆర్. రమేష్‌కుమార్ రెడ్డి



**రాయచోటి, జూన్ 13ప్రభాతవార్త:**

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్‌బాబు యువ గళంపాదయాత్రలో మంగళవారం నారా లోకేష్‌బాబును రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ , మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి కలిసి ఆయనకు సంఘీభావంగా కడప జిల్లాలో చివరిరోజు సందర్భంగా పాదయాత్ర చేశారు. బద్వేల్ నియోజకవర్గం పి.పి.కుంట దగ్గర రమేష్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అన్ని వేళలా అండగా ఉంటుందన్నారు. వైసిపి ప్రభుత్వం చేస్తున్న అవినీతి అరాచకాలు ధరల పెరుగుదల ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ముఖ్యంగా విద్యుత్ ఛార్జిలు, బస్సు ఛార్జిలు నిత్యవసర వస్తువులు పెరుగుదల నివారించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించాలని, ఆ విధంగా ముందుకు వెళ్లాలని రమేష్‌కుమార్‌రెడ్డికి లోకేష్‌బాబు సూచించారు. రమేష్‌కుమార్‌రెడ్డి అనుచరులు పాల్గొన్నారు.

## ఉర్దూ పాఠశాలకు ఉపాధ్యాయులను నియమించండి

**చిట్వేలి, జూన్ 13 ప్రభాతవార్త**



చిట్వేలి మండలంలో ఉర్దూ భాషను అభ్యసిస్తూ ఉపాధ్యాయులు లేక విద్యార్థులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ విద్యా సంవత్సరానికైనా ఉపాధ్యాయులను నియమించాలని మంగళవారం చిట్వేలి హెల్ప్‌లైన్ సొసైటి ఆధ్వర్యంలో సంస్థ బాధితులు మూకుమ్మడిగా మండల విద్యాశాఖ అధికారి మహేశ్వర్‌రావుకు వినతిపత్రాన్ని అందజేశారు. సిహెచ్ఎస్ సభ్యులు మాట్లాడు తూ గత 60 సంవత్సరాలుగా ప్రభుత్వంచే చిట్వేలిలో ఉర్దూ మాద్యమ పాఠశాల నిర్వహించేవారని, కాగా గడిచిన 3 సంవత్సరాల నుంచి ఉన్న ఇద్దరు బోదన సిబ్బందిని బదిలీ చేయడంతో ఉర్దూ విద్యను అభ్యసించే 40 మందికి పైగా విద్యార్థుల చదువు అగ్యమగోచరంగా మారిందన్నారు. ఈ విద్యా సంవత్సరానికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ చూపి చిట్వేలి ఉర్దూ పాఠశాలకు బోధన సిబ్బందిని నియమించాలని ఎంఇఒను మహేశ్వర్‌రావును వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఎస్ సంస్థ కార్యకర్తలు ఇంతియాజ్‌అహ్మద్, కందుల నరసింహనాయుడు, సిపిఎం నాయకులు పందికాళ్ల మణి, లింగం నాగేశ్వరరావు, తల్లిదండ్రులు షేక్‌సాధిక్‌ఆలీ, మౌలాన జౌహర్‌ఆలీ, షేక్ యస్దానిబాషా, హఫీజ్, అద్నాన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కార్లు, బైకుల వేలంపాట

**రాయచోటి టౌన్, జూన్ 13ప్రభాతవార్త:**

రాయచోటి పట్టణం ఎస్ఈబి స్టేషన్‌లో బుధవారం ఉదయం 10.30 గంటలకు ఎక్సైజ్ నేరంలో పట్టుబడిన కార్లు, బైకులు వేలం వేయడం జరుగుతుందని ఎస్ఈబి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్. ధీరజ్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వేలంపాటలో పాడే వ్యక్తులు డిపాజిట్ చెల్లించి పాటలో పాల్గొనాలన్నారు. పాట పడి వాహనాలు దక్కించుకున్న వారు పూర్తి మొత్తం వెంటనే అక్కడే చెల్లించాలన్నారు. వాహనాల బ్రేక్ ఇన్‌స్పెక్టర్ పరిశీలించి వాటి యొక్క రేటును నిర్ణయించడం జరిగిందని, రేటుపైన వేలందారులు పాడాల్సి ఉంటుందన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు భోజనం సమకూర్చిన మానవతా స్వచ్ఛంద సంస్థ

**రాజంపేట అర్బన్, జూన్ 13 ప్రభాతవార్త**



రాజంపేట మానవతా స్వచ్ఛంద సేవాసమితి ప్రతినిధులు మంగళవారం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు, గర్భిణి స్త్రీలకు భోజనం ప్యాకెట్లను అందజేశారు. గత 12 రోజులుగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ రాజంపేటశాఖ చైర్మన్ తుంగా రమణారెడ్డి, అధ్యక్షుడు నందకిషోర్‌గౌడ్, జిల్లా సంయుక్త కార్యదర్శి ఎస్.అబ్దుల్లా, డైరెక్టర్ కె.సురేష్, సంయుక్త కార్యదర్శి ఎన్.చెంగారావు, సుబ్బారావు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమానికి కూలర్ వితరణ

అనాధ వృద్ధులను ఆదుకుంటాం

– బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి.వి.ఎన్.ప్రసాద్.

**బద్వేలు అర్బన్, జూన్ 13 ప్రభాతవార్త :**



అనేక రకాలుగా ఆసరా కోల్పోయిన అనాధ వృద్ధులకు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి.వి.ఎన్.ప్రసాద్ అన్నారు. మంగళవారం సీనియర్ న్యాయవాది పి.వి.ఎన్.ప్రసాద్, సతీమణి పత్తి రమాదేవిల 38వ వార్షికోత్సవం సందర్భంగా తెలుగు గంగ కాలనీలో ఉండే నిరాశ్రయుల వసతిగృహానికి 6 వేల రూపాయలు విలువ చేసే కూలర్ వితరణతో పాటు వృద్ధులకు రుచికరమైన భోజనం, పండ్లు వితరణ కార్యక్రమాన్ని వారి చేతుల మీదుగా నిర్వహించారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది పి.వి.ఎన్.ప్రసాద్ మాట్లాడుతూ అనేక రకాలుగా ఆసరా కోల్పోయిన అనాధ వృద్ధులకు తమ వంతు సహాయసహకారాలు ఎల్లప్పుడు అందజేస్తానన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని వృద్ధులకు కూలర్ వితరణ చేయడం జరిగిందని, మరి కొన్ని రోజులలో వృద్ధాశ్రమానికి ఎల్ఈడి టీవిని కూడా వితరణ చేస్తానని వారు తెలిపారు. అనంతరం ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవికుమార్ సీనియర్ న్యాయవాది పి.వి.ఎన్.ప్రసాద్, కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.జూనియర్స్ బి.వినిత, యం.రాజేశ్వరి పాల్గొన్నారు.

## బాదుడు రెడ్డిగా మారిన జగన్‌రెడ్డి



**వేంపల్లె, జూన్ 13, ప్రభాతవార్త :**

కరెంటు తీగలు పట్టుకుంటే షాక్ కొట్టడం సహజం. కానీ బాదుడురెడ్డిగా మారిన సీఎం జగన్‌రెడ్డి పాలనలో కరెంటు బిల్లు ముట్టుకుంటేనే షాక్ కొడుతోందని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. మంగళవారం వేంపల్లెలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు మేము అధికారంలోకి వస్తే కరెంటు ఛార్జిలు పెంచనే పెంచము.. ఇంకా తగ్గిస్తామని జగన్ ఊరూ, వాడా చెప్పారన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత బాదుడే బాదుడు, దంచుడే దంచుడు, పెంచుడే పెంచుడుగా మారిందన్నారు. విద్యుత్ ఛార్జిలతో పాటు కస్టమర్ ఛార్జిలు, స్థిర ఛార్జిలు, ట్రూ అప్ ఛార్జిలు, సర్దుబాటు ఛార్జిలు, విద్యుత్ సుంకం ఇలా రకరకాల పేరుతో వినియోగదారులపై భారం మోపుతున్నారన్నారు. గత నాలుగేళ్లలో సీఎం జగన్ ప్రభుత్వం 7సార్లు కరెంటు ఛార్జిలు పెంచిందన్నారు. ఇటీవల కాంగ్రెస్ నేత ధ్రువకుమార్‌రెడ్డి తల్లి రామాంజనమ్మ కాలికి శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటికి వచ్చారు. విషయం తెలుసుకున్న తులసిరెడ్డి ఆమె ఇంటికి వెళ్లి పరామర్శించారు.

## ఆర్టీసి ఉద్యోగులకు అభినందించిన డిఎం

**బద్వేలు అర్బన్, జూన్ 13 ప్రభాతవార్త :70**



ఆర్టీసి అభివృద్ధిలో ఉద్యోగులు భాగస్వామ్యం కావాలని బద్వేలు డిపో గ్యారేజీ నందు మంగళవారం జరిగిన ఆదర్శ ఉద్యోగుల అభినందన సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న డిపో మేనేజర్ శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్థను ప్రగతిపథంలో నడిపించేందుకు అందరూ తమ వంతు కృషి చేయాలని, అత్యధిక డీజల్ పొదుపు చేసిన డ్రైవర్లను, డిపో అభివృద్ధికి ఆదాయం, డీజల్, కార్గో వివిధ అంశాలలో సంస్థను అభివృద్ధి బాటలో నడిపించేందుకు ఉద్యోగులందరూ సమిష్ఠిగా కృషి చేయాలని తెలియజేశారు. ఉత్తమ ఇంధన పొదుపు సాధించిన డ్రైవర్లకు, అధిక ఆదాయం సాధించిన కండక్టర్లకు, గ్యారేజీ నందు ఉత్తమ నైపుణ్యం కలిగిన మెకానిక్‌లకు సంస్థ అభివృద్ధికి కృషిచేసిన వారికి ప్రశంసా పత్రాలు మరియు బహుమతులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్‌టిఐ బి.యస్.నాయక్, యంసి శివ ప్రసాద్‌తో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా అధికారంలోకి వస్తే పాడాను కొనసాగించాలి



**వేంపల్లె, జూన్ 13, ప్రభాతవార్త :**

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పాడాను కొనసాగించాలని వేంపల్లె టీడీపీ మండల కన్వీనరు రామమునిరెడ్డి కోరారు. బద్వేలు నియోజకవర్గంలో జరుగుతున్న యువగళం పాదయాత్రలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్‌ను పులివెందుల ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి, పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డెప్పగారి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ మండల కన్వీనరు రామమునిరెడ్డి, టీడీపీ నేత జయచంద్రారెడ్డిలు కలిసి రైతులకు సంబంధించిన సమస్యలపై వినతిపత్రం అందించారు. పులివెందులలో పాడాను కొనసాగించడంతో పాటు రైతులకు సంబంధించిన మరిన్ని పథకాలు మేనిఫెస్టోలో చేర్చాలని కోరారు. దీంతో స్పందించిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ మాట్లాడుతూ కుప్పం, పులివెందులను రెండు కళ్లలాగా చూసుకుంటామని హామీఇచ్చారు. పులివెందులలో పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కష్టపడాలని తెలిపారు. ఇటీవల వైకాపా నుండి టీడీపీలో చేరిన మాజీ దేవస్థాన చైర్మన్ జయచంద్రారెడ్డి, అలిరెడ్డిపల్లె బాలక్రిష్ణారెడ్డిలను లోకేష్‌తో మారెడ్డి రవీంద్రనాథరెడ్డి, రెడ్డెప్పగారి శ్రీనివాసులురెడ్డి పరిచయం చేశారు. పార్టీలో చేరిన వారిని లోకేష్ అభినందించి టీడీపీ గెలుపు కోసం సైనికుడిలా పని చేయాలని కోరారు. పార్టీ కోసం కష్టపడిన వారికి గుర్తింపు ఇస్తానని లోకేష్ హామీచ్చారు. లోకేష్‌ను కలిసిన వారిలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇనయతుల్లా, తదితరులు పాల్గొన్నారు.

## జూపూడిని మర్యాదపూర్వకంగా కలిసిన మాలమహానాడు రాష్ట్రఉపాధ్యక్షుడు

**ఓబులవారిపల్లె, జూన్ 13, ప్రభాతవార్త:**



విజయవాడలో రాష్ట్ర వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వ న్యాయ సలహాదారుడు,వైఎస్ఆర్‌సిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు జూపూడి ప్రభాకర్‌రావును ఆయన నివాసంలో మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగం సంజీవ్ కలిశారు. ఈ సందర్భంగా ఆయన దళితుల సమస్యలు, దళితులకు రావాల్సిన సబ్సిడీ పథకాలు ఎస్సీ సబ్ ప్లాన్ పథకాలన్నీ అర్హులకు అందజేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతేకాకుండా 28 ఎస్సీ సప్లై పథకాలు ఎత్తేయడం వల్ల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మాలలు ఎప్పుడు వైఎస్ఆర్‌సిపీకి మాలలు ఓటు బ్యాంకు అని వైసీపీకి అందండలకు మాలలే అన్నారు. అందువల్ల మాలలకు ప్రభుత్వం ప్రథమ ప్రయారిటీ ఇవ్వాలని అలాగే ఎస్సీ సబ్ ప్లాన్ పథకాలు యథావిధిగా కొనసాగించాలన్నారు.కార్యక్రమానికి పండు, మాల మహానాడు, కెనడీ సుందర్‌రావు, మల్లేష్, మాల మహానాడు, కార్యకర్తలు పాల్గొన్నారు.